# శుభోదయం


ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 323, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 04 - ఫిబ్రవరి - 2025


## అమెరికా సంగతి అక్కడ చూసుకుంటాం

చైనాపై సుంకాలు విధించాలన్న అమెరికా అధ్యక్షుడి ట్రంప్ నిర్ణయంపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండిపడింది.



చైనాపై సుంకాలు విధించాలన్న అమెరికా అధ్యక్షుడి ట్రంప్ నిర్ణయంపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండిపడింది. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో వాషింగ్టన్ నిర్ణయాన్ని సవాలు చేస్తామని

మిగతా 2లో

## ఇజ్రాయెల్ సైన్యాధిపతిగా ఇయల్ జమీర్

ఇజ్రాయెల్ సైన్యాధిపతిగా మాజీ మేజర్ జనరల్ ఇయల్ జమీర్ నియమితులయ్యారు.

ఇజ్రాయెల్ సైన్యాధిపతిగా మాజీ మేజర్ జనరల్ ఇయల్ జమీర్ నియమితులయ్యారు. ఈమేరకు దేశ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇజ్రాయెల్ ఆర్మీ తదుపరి చీఫ్ ఆఫ్ స్టాఫ్ గా మాజీ మేజర్ జనరల్ ఇయల్ జమీర్ నియమితులయ్యారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ,

మిగతా 2లో



## భూమి దిశగా దూసుకువస్తున్న ఫుట్ బాల్ మైదానం కంటే పెద్ద ఆస్టరాయిడ్.. నాసా ఏం చెబుతోందంటే...!

భూమి వైపుకు దూసుకువస్తున్న 130 - 300 అడుగుల పొడవు గల గ్రహశకలం

2024 డిసెంబర్ 27న నాసాకి చెందిన అస్టరాయిడ్ టెర్రెస్ట్రియల్ ఇంపాక్ట్ లాస్ట్ అలర్ట్ సిస్టం ఈ గ్రహ శకలాన్ని గుర్తించిన వైనం



భూమి వైపు దూసుకొస్తున్న గ్రహశకలాలు ఎప్పటికప్పుడు ప్రపంచాన్ని భయపెడుతూనే ఉన్నాయి. తాజాగా, అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) శాస్త్రవేత్తలు

మిగతా 2లో

### సామాన్య.. మధ్యతరగతికి

## మేలు చేసే బడ్జెట్



- స్టీల్‌ప్లాంట్‌కు రూ.3 వేల కోట్ల కేటాయింపు: శ్రీనివాసవర్మ
- కేంద్ర బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేదిగా ఉందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు.
- కేంద్రబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత రీతిలో ప్రాధాన్యం దక్కిందన్నారు.
- సవరించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని ఆమోదిస్తూ బడ్జెట్‌లో ప్రస్తావన ఉందన్నారు.

న్యూఢిల్లీ, : కేంద్ర బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేదిగా ఉందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. కేంద్రబడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు సముచిత రీతిలో ప్రాధాన్యం దక్కిందన్నారు. సవరించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని ఆమోదిస్తూ బడ్జెట్‌లో ప్రస్తావన ఉందన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

### ఈ బడ్జెట్ తో మధ్య తరగతి ప్రజలు

# సంబరాలు చేసుకుంటున్నారు

రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు

మిడిల్ క్లాస్ బడ్జెట్ గా ఇది గుర్తుండిపోతుందన్న విజయసాయి

ఇటీవలే రాజ్యసభ సభ్యత్వానికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసిన విజయసాయి రెడ్డి కేంద్ర బడ్జెట్ పై వరుస ట్వీట్లు పెడుతున్నారు.

కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ 2025 సంవత్సరానికి సంబంధించి కేంద్ర బడ్జెట్ ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టారు.



ఇటీవలే రాజ్యసభ సభ్యత్వానికి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసిన విజయసాయి రెడ్డి కేంద్ర బడ్జెట్ పై వరుస ట్వీట్లు పెడుతున్నారు.కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ 2025 సంవత్సరానికి సంబంధించి కేంద్ర బడ్జెట్ ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టారు. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందిస్తున్న మాజీ ఎంపీ కేంద్రంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన.. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్ పై తనకు నమ్మకం ఉందని, సాధారణ పౌరుల ఆర్థిక భద్రతను బలోపేతం చేయడమే కాకుండా,

### తణుకు ఎస్సై ఆత్మహత్యకు

## ఆ ఫ్యాక్టరీయే కారణం



- తణుకు రూరల్ ఎస్సై మూర్తి తుపాకీతో కాల్చుకొని చనిపోవడం చాలా బాధాకరమని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి అన్నారు.
- ఈ విషయమై కారుమూరి ఆదివారం (ఫిబ్రవరి2) మీడియాతో మాట్లాడారు.
- ‘ఆ ఎస్సై చాలా మంచివాడు ధైర్యవంతుడు.. కానీ అలా చేసుకోవడం బాధాకరం.
- దీనంతటికీ మూలకారణం తేతలిలో ఉన్న పశువధ ఫ్యాక్టరీనే అన్నది నూరు శాతం నిజం.

పశ్చిమగోదావరి జిల్లా:తణుకు రూరల్ ఎస్సై మూర్తి తుపాకీతో కాల్చుకొని చనిపోవడం చాలా బాధాకరమని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి అన్నారు. ఈ విషయమై కారుమూరి

## దానిపై కేంద్రం ప్రకటన చేసి తీరాల్సిందే

### జనాభా లెక్కలు లేకుండా ప్రగతి ఎలా సాధ్యమవుతుంది

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.

ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.

జనగణన ఇంకెప్పుడు చేస్తారని ప్రశ్నించారు. జనగణనను కేంద్రం కావాలనే విస్మరిస్తోందని మండిపడ్డారు.

జనాభా లెక్కలు లేకుండా ప్రగతి ఎలా సాధ్యమవుతుందని అన్నారు.

జనాభా లెక్కలు లేమితో వృద్ధికి ఆటంకం కలుగుతుందని చెప్పారు.



కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జనగణన ఇంకెప్పుడు చేస్తారని ప్రశ్నించారు. జనగణనను కేంద్రం కావాలనే విస్మరిస్తోందని మండిపడ్డారు. జనాభా లెక్కలు లేకుండా ప్రగతి ఎలా సాధ్యమవుతుందని అన్నారు.

మిగతా 2లో

### యోగి సర్కారును మెచ్చుకున్న

## ఉపరాష్ట్రపతి ధన్కర్



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా అత్యంత వేడుకగా కొనసాగుతోంది. ప్రముఖులతో పాటు సామాన్యులు కూడా త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు.

తాజాగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పవిత్ర సంగమంలో పుణ్య స్నానం ఆచరించారు.

ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో కుంభమేళా అత్యంత వేడుకగా కొనసాగుతోంది.

మిగతా 2లో

## బడ్జెట్‌పై బాబు ప్రభావం

సీఎం సూచనతోనే జల్‌జీవన్ గడువు పొడిగింపు

ఎంఎస్‌ఎంఈలకు కేంద్రం ప్రాధాన్యం

గురజాడ స్మరణ తెలుగువారికి గర్వకారణం

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు హర్షం

గడిచిన ఏడు నెలలుగా రాష్టాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాల ప్రభావం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఉందని పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు అన్నారు.

గతంలో ప్రధాని మోదీకి జల్‌జీవన్ మిషన్ గడువును పొడిగించాలని సీఎం చంద్రబాబు చేసిన వినతి మేరకే, బడ్జెట్‌లో 2028 వరకు దానిని పొడిగించారని కేంద్ర మంత్రి తెలిపారు



న్యూఢిల్లీ, : గడిచిన ఏడు నెలలుగా రాష్టాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాల ప్రభావం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఉందని పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. గతంలో ప్రధాని మోదీకి జల్‌జీవన్ మిషన్ గడువును పొడిగించాలని సీఎం చంద్రబాబు చేసిన వినతి మేరకే, బడ్జెట్‌లో 2028 వరకు దానిని పొడిగించారని కేంద్ర మంత్రి తెలిపారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా

## 25 ఏళ్ల తర్వాత బీజేపీ గెలవబోతుంది



- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఆదివారం గోండా నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.
- అక్కడి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అజయ్ మహావర్ను గెలిపించాలని, ఢిల్లీలో బీజేపీ సర్కార్ ఏర్పాటు చేసి నరేంద్ర మోడీకి మరింత బలం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఆదివారం గోండా నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

మిగతా 2లో

తెలంగాణకు చిల్లిగవ్వ కూడా తీసుకురాలేదు

ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన అని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణలో జరిగిన ఆత్మహత్యల గురించి ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ .ఆకలిచావులు, ఆత్మహత్యల తెలంగాణను పదేళ్ల పాలనతో కేసీఆర్ దేశానికే అన్నపూర్ణగా నిలబెట్టారని తెలిపారు.

ఏడాది కాంగ్రెస్ పాలన లో అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణను చేశారని. దుయ్యబట్టారు.

### ఇది ప్రజాపాలన కాదు,

# ప్రజలను వేధించే పాలన




ఇది ప్రజాపాలన కాదు.. ప్రజలను వేధించే పాలన అని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.తెలంగాణలో జరిగిన ఆత్మహత్యల గురించి ట్విట్టర్ వేదికగా

మిగతా 2లో

### ఆయన మన ప్రాంతం వాడు

## కావడం మన అదృష్టం



- ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నిర్వహించిన భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.
- భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టమని అన్నారు.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నిర్వహించిన భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో

మిగతా 2లో

# అమెరికా సంగతి అక్కడ చూసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి..)

ఆ శాఖ ఆదివారం ప్రకటించింది.కెనడా, మెక్సికోపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధిస్తూ ట్రంప్ శనివారం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి రానున్నాయి.దీనిపై చైనా స్పందిస్తూ అమెరికా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొంది. దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. "అమెరికా తప్పుడు పద్ధతులు అనుసరిస్తోంది. దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాం. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఈ చర్యలతో అమెరికా సమస్యలు తీరకపోగా.. సాధారణ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్య సహకారాలు దెబ్బతింటాయి. ఈ విషయాన్ని సహేతుక దృష్టితో వాషింగ్టన్ చూడాలి. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారి బెదిరించకుండా.. తన దేశంలో ఫెంటనిల్ వంటి సమస్యలను సొంతగా పరిష్కరించుకోవాలి. తప్పుడు పద్ధతులను సరిచేసుకోవాలని అమెరికాను కోరుతున్నాం" అని చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో కోరింది.అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రధాన ప్రచారాస్త్రాల్లో ఫెంటనిల్ అంశం ఒకటి. ఈ డ్రగ్‌ను తమ దేశంలోకి డంప్ చేస్తోందన్న ఒక్క కారణంతోనే చైనాపై 25శాతం అదనపు టారీఫ్‌ను విధిస్తానని నాడే ఆయన హెచ్చరించారు. కేంద్ర నాడీ వ్యవస్థపై పనిచేసే ఈ నొప్పి నివారిణి.. హెరాయిన్ కంటే 50 రెట్లు శక్తిమంతమైందని నిపుణులు చెబుతున్నారు. రెండు మిల్లీ గ్రాముల డోసు కూడా ప్రాణాంతకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి బానిసలుగా మారిన వారు తప్పుడు చీటీలతో ఔషధ దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. దీనిని ఇతర మాదక ద్రవ్యాలతో కలిపి కూడా వాడుతున్నట్లు తెలుస్తోంది.2022 సంవత్సరంలో ఫెంటనిల్ అధిక డోస్ కారణంగా 1,07,941 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా సీడీసీ పేర్కొంది. అంటే సగటున రోజుకు 295 మంది దీని కారణంగా చనిపోతున్నారు. 2023లో ఈ సంఖ్య 1,10,640 ఉండొచ్చని అంచనా వేస్తోంది. 2019లో కొందరు అమెరికా అధికారులు ఈ డ్రగ్‌ను సామూహిక విధ్వంసక ఆయుధంగా వర్గీకరించాలని కోరినట్లు న్యూయార్క్ పోస్టు కొన్ని నెలల కిందట ప్రచురించిన కథనంలో పేర్కొంది.

# ఇజ్రాయెల్ సైన్యాధిపతిగా ఇయల్ జమీర్

(మొదటి పేజీ తరువాయి..)

రక్షణ మంత్రి కాట్జ్ సంయుక్తంగా ఆయనను ఎంపిక చేశారు' అని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.2023 అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడుల్లో టెల్‌అవీవ్ పౌరులు 1,200 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మిలిటెంట్ సంస్థ దాడిని నిరోధించడంలో భద్రతా వైఫల్యానికి బాధ్యత వహిస్తూ.. ఇజ్రాయెల్ సైన్యాధిపతి (చీఫ్ ఆఫ్ స్టాఫ్) లెఫ్టినెంట్ జనరల్ హెర్జీ హలేవీ ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. మార్చి 6న తాను బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈక్రమంలోనే ఇజ్రాయెల్ తన కొత్త సైన్యాధిపతిని ప్రకటించింది. ఈ సందర్భంగా హలేవీ నూతన సైన్యాధిపతి ఇయల్‌కు అభినందనలు తెలిపారు.ఇజ్రాయెల్ సైన్యంలో 28 ఏళ్లు పనిచేసిన అనుభవం జమీర్‌కు ఉంది. 2018 నుంచి 2021 వరకు మిలిటరీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. దక్షిణ కమాండర్లకు సైతం ఆయన నాయకత్వం వహించారు. ఈ విభాగం గాజా సరిహద్దు సహా సైనిక కార్యకలాపాలు, రక్షణకు బాధ్యతలను పర్యవేక్షిస్తోంది. జమీర్ గతంలో నెతన్యాహుకు సైనిక కార్యదర్శిగానూ విధులు నిర్వర్తించారు.

# భూమి దిశగా దూసుకువస్తున్న ఫుట్ బాల్ మైదానం కంటే పెద్ద ఆస్టరాయిడ్.. నాసా ఏం చెబుతోందంటే...!

(మొదటి పేజీ తరువాయి..)

2024 వైఆర్ 4 అనే గ్రహశకలాన్ని కనుగొన్నారు. ఇది 2032లో భూమిని ఢీకొనే అవకాశం ఉందని నాసా శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. అబుదాబిలోని ఇంటర్నేషనల్ ఆస్ట్రానమీ సెంటర్ (ఐఏసీ) తెలిపిన వివరాల ప్రకారం.. ఈ భారీ గ్రహశకలం భూమివైపు దూసుకువస్తోందని, దీని పరిమాణం సుమారు ఫుట్‌బాల్ మైదానం కంటే పెద్దగా ఉంటుందని తెలిపారు. ఇది భూమి వైపు చాలా వేగంగా వస్తోందని, భూమిని ఢీకొట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, 2032లో భూమిని ఢీకొట్టవచ్చని అంచనా వేశారు. 130 - 300 అడుగుల పొడవు గల ఈ గ్రహశకలం మానవాళి మొత్తానికి తక్కువ ప్రమాదకారి అయినా ఒక పెద్ద నగరాన్ని తీవ్రంగా నాశనం చేయగల శక్తిని కలిగి ఉండొచ్చని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. దీని ప్రభావం 8 మెగా టన్నుల టీఎన్‌టీకి సమానమని, ఇది హిరోషిమాపై ప్రయోగించిన అణుబాంబు కన్నా 500 రెట్లు శక్తివంతమైనది అయి ఉండవచ్చని వారు వెల్లడించారు. అయితే, 2032 డిసెంబర్ 22న ఈ గ్రహశకలం భూమిని ఢీకొట్టే అవకాశం ఒక్క శాతమేనని, అంటే 99 శాతం దాని ప్రభావం భూమిపై ఉండదని వారు తెలిపారు. కాగా, ఈ గ్రహశకలాన్ని 2024 డిసెంబర్ 27న నాసాకు చెందిన ఆస్టరాయిడ్ టెర్రెస్ట్రియల్ ఇంపాక్ట్ లాస్ట్ అలర్ట్ సిస్టమ్ కనిపెట్టింది.

# సామాన్య.. మధ్యతరగతికి మేలు చేసే బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి..)

పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనా రూ.35,400 కోట్లలో ఇంకా రూ.12 వేల కోట్లు ఇస్తామని బడ్జెట్ స్పష్టం చేసిందన్నారు. జలజీవన్ మిషన్ పనుల పొడగింపుతో రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఉద్యోగులకు రూ.12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం చరిత్రాత్మక నిర్ణయమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ 8,400వేల కోట్లు, కొత్త బడ్జెట్‌లో దాదాపు రూ.3 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ బడ్జెట్ నిరూపించిందని చెప్పారు.

# తణుకు ఎస్సై ఆత్మహత్యకు ఆ ఫ్యాక్టరీయే కారణం

ఆదివారం(ఫిబ్రవరి2) మీడియాతో మాట్లాడారు. 'ఆ ఎస్సై చాలా మంచివాడు ధైర్యవంతుడు..కానీ అలా చేసుకోవడం బాధాకరం. దీనంతటికీ మూలకారణం తేతలిలో ఉన్న పశువధ ఫ్యాక్టరీనే అన్నది నూరు శాతం నిజం. కొన్ని నెలల క్రితం గేదెలు దొంగతనం జరిగిన ఘటనలో దొంగను పట్టుకొన్నారు ఎస్సై మూర్తి. గతంలో గేదెలు దొంగిలించినా గానీ దొరికేవి. ఇప్పుడు గేదెలు దొంగిలించిన ఐదు నిముషాల్లోనే తేతలి ఫ్యాక్టరీలో అమ్మేస్తున్నారు. ఫ్యాక్టరీ లోపలికెళ్లిన రెండునిముషాల్లో మాంసానికి మాంసం ఎముకలకు ఎముకలు చర్మానికి చర్మం వేరు చేసేస్తున్నారు.అలా గేదెలు దొంగను పట్టుకొన్నా కానీ అప్పటికే వాటిని ఫ్యాక్టరీలో అమ్మేశాడు. ఆ దొంగ నుంచి ఎమౌంట్ రికవరీ చేసి గేదెలు యజమానికి న్యాయం చేశారు ఎస్సై మూర్తి. గతంలో ఆ ఆరోపణలతో సస్పెండ్ అయినా ఎస్సై మూర్తి మనస్తాపంతో ఇలా బలవన్మరణం చెంది ఉండచ్చు. ఎస్సై ఆత్మహత్యకు కారణమైన పశువధ ఫ్యాక్టరీని ఇప్పటికైనా ఇక్కడి కూటమి ఎమ్మెల్యే మూయించాలి.ఇంకా ఎన్ని ప్రాణాలు బలికొంటారు. అక్కడ ప్రజలు అన్నం కూడా తినలేని పరిస్థితిలో అల్లాడిపోతున్నారు. కానీ ఇక్కడి కూటమి ఎమ్మెల్యే రాధాకృష్ణ ఉత్తర్ ప్రదేశ్ నుంచి వచ్చిన కసాయి వ్యాపారికి కొమ్ముకాస్తున్నాడు. పర్మిషన్లు లేని పశువధ శాలకు పోలీసులతో కాపలాకాయిస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నాడు.ఆ ఫ్యాక్టరీకి ఎటువంటి పర్మిషన్లు లేవని మేం ఎన్నిసార్లు నిరూపించాలి. ఇక్కడి ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణకు డబ్బే ప్రధానమా ప్రజలు అక్కర్లేదా'అని కారుమూరి ప్రశ్నించారు.

# యోగి సర్కారును మెచ్చుకున్న ఉపరాష్ట్రపతి ధన్కర్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రముఖులతో పాటు సామాన్యులు కూడా త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పవిత్ర సంగమంలో పుణ్య స్నానం ఆచరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభమేళాకు ఘనమైన ఏర్పాట్లు చేశారని యోగి ప్రభుత్వాన్ని ప్రశంసించారు. మౌని అమావాస్య నాడు జరిగిన ప్రమాదం గురించి మీడియా ఆయనను ప్రశ్నించినప్పుడు ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే పరిస్థితులు సద్దుమణిగాయని, దీనిని చూస్తుంటే యూపీ సర్కారు ఎంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నదో ఇట్టే గ్రహించవచ్చని అన్నారు. ఈ విషయంలో సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మెచ్చుకోవాలని ఉపరాష్ట్రపతి అన్నారు. ఈ భూమిపై ఎక్కడా ఇంతటి భారీ కార్యక్రమం జరిగివుండదు. కుంభమేళా నిర్వహణకు యూపీ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని ధన్కర్ పేర్కొన్నారు.

# 25 ఏళ్ల తర్వాత బీజేపీ గెలవబోతుంది

(మొదటి పేజీ తరువాయి..)

అక్కడి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అజయ్ మహావర్ను గెలిపించాలని, ఢిల్లీలో బీజేపీ సర్కార్ ఏర్పాటు చేసి నరేంద్ర మోడీకి మరింత బలం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం అందరూ ఇంట్లోనే ఉంటారని మీ ఇంటికి వచ్చాను.. అంటూ కర్తాల్ నగర్ స్థానికులతో మాట్లాడారు. ఢిల్లీ ప్రభుత్వం గురించి నేను కొత్తగా మీకు చెప్పాల్సిన అవసరం లేదు.. ఇక్కడ సీఎం 16 నెలలు జైల్లో ఉన్నారని గుర్తుకు చేశారు. ఢిల్లీలో 25 ఏళ్ల తర్వాత బీజేపీ గెలవబోతుందని, అందరూ మద్దతు తెలపాలని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎంత కష్టపడుతున్నారనేది అందరికీ తెలుసన్నారు.తాను తెలంగాణ మొదటి ఆర్థిక మంత్రిని అని, తనకు బడ్జెట్ మీద పూర్తి అవగాహన ఉందని చెప్పారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా గొప్పగా ఉందని, ఢిల్లీలో ఉండే ఎక్కువ మంది మధ్యతరగతి వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# ఆయన మన ప్రాంతం వాడు కావడం మన అదృష్టం

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టమని అన్నారు. నేలకొండపల్లిలో రామదాసు మందిరాన్ని అభివృద్ధి చేస్తా అని కీలక ప్రకటన చేశారు. కాగా, భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో కూడా భక్త రామదాసు 392వ జయంతి ఉత్సవాలను వాగ్గేయకారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.య ఈ సందర్భంగా నిర్వహించిన భక్తి సంగీతం ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.భక్త రామదాసు ధ్యాన మందిరంలో ఫిబ్రవరి 1వ తేదీన ప్రారంభమైన ఈ ఉత్సవాలు.. 3వ తేదీ వరకు కొనసాగుతాయి. ఈ ఉత్సవాల సందర్భంగా మూడు రోజులపాటు పలు సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు.

# ఈ బడ్జెట్ తో మధ్య తరగతి ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు

దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో కూడా బడ్జెట్ సహాయపడుతుందని తెలిపారు.రూ.12.75 లక్షల వరకు ఆదాయంపై పూర్తి పన్ను మినహాయింపు లక్షలాది కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. అలాగే మరో ట్వీట్ లో అనేక నిత్యావసర వస్తువులపై కస్టమ్ డ్యూటీని తగ్గించడం ద్వారా.. అవి చౌకగా మారాయని, ఇది నేరుగా మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు. ఈ బడ్జెట్ ఆర్థిక శ్రేయస్సు, వికసిత్ భారత్ దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. అలాగే ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం సాహసోపేతమైన సంస్కరణలకు పర్యాయపదంగా ఉందని, రెగ్యులేటరీ సంస్కరణల కోసం ఉన్నత-స్థాయి కమిటీ మరొక పరివర్తన దశ అని తెలియజేశారు. ఈ క్రమబద్ధీకరణ నిబంధనలు, లైసెన్స్‌లు, అనుసరణలు వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరుస్తాయని, విశ్వాస ఆధారిత పాలనను బలోపేతం చేస్తాయని విశ్వసించారు.భారత వ్యాపారవేత్తలు వ్యాపారాలను మెరుగుపరుచుకోవడం కోసం ఈ బడ్జెట్ గేమ్-ఛేంజర్! అని వ్యాఖ్యానించారు. ఇక తాజాగా.. 2025 బడ్జెట్ 'మధ్యతరగతి బడ్జెట్'గా గుర్తుండిపోతుందని, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ యొక్క రికార్డు వరుసగా 8వ బడ్జెట్ అని, ఈ బడ్జెట్ తో భారతదేశంలోని మధ్యతరగతి ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని చెప్పారు. ఆదాయపు పన్ను మినహాయింపు, తగ్గిన కస్టమ్ డ్యూటీలు, బలమైన ఆర్థిక సంస్కరణలతో, ఈ బడ్జెట్ కష్టపడి పనిచేసే కుటుంబాలను శక్తివంతం చేస్తుందని, దేశం యొక్క అభివృద్ధి పథాన్ని బలోపేతం చేస్తుందని విజయసాయి రెడ్డి రాసుకొచ్చారు. ఈ ట్వీట్లతో రాజకీయాలకు స్వస్తి చెబుతున్నానని రాజీనామా చేసిన విజయసాయి రెడ్డి.. బడ్జెట్ పై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం నిన్న 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపునిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ లో ప్రకటించారు. దీనిపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. ఈ ఏడాది ప్రకటించిన బడ్జెట్ 'మిడిల్ క్లాస్ బడ్జెట్' గా గుర్తుండిపోతుందని తెలిపారు. పైగా ఇది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు రికార్డు స్థాయిలో 8వ బడ్జెట్ అని వెల్లడించారు. ఈ బడ్జెట్ తో దేశంలో మధ్య తరగతి ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. ఆదాయ పన్ను ఊరట, కస్టమ్స్ సుంకాలు తగ్గించడం, దృఢమైన ఆర్థిక సంస్కరణలతో... కష్టించి పనిచేసే కుటుంబాలకు ఈ బడ్జెట్ సాధికారత కల్పిస్తుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి పథాన్ని మరింత బలోపేతం చేస్తుందని వివరించారు.ఆదాయం కేంద్రానికి వెళ్లిందని, 8 మంది బీజేపీ ఎంపీలను తెలంగాణ గెలిపించి పంపించిందని గుర్తుచేసింది. అయినా.. తెలంగాణకు ప్రధాని మోదీ ద్రోహం చేశారని విమర్శించింది. ఈ బడ్జెట్‌లో కేంద్ర సెస్‌లను మరింత పెంచుకుందని, దానివల్ల రాష్ట్రాల పన్నుల వాటాలు తగ్గే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేసింది. కేంద్ర సౌజన్య పథకాలపై రాష్ట్రాలు ఆధారపడేలా నిధులు పెంచిందని, సీఎస్ఎస్‌లను రాష్ట్రాలు వర్తింపజేసుకోవాలా? లేదా? అన్న స్వయం నిర్ణయాధికారాన్ని విస్మరించిందని విమర్శించింది.శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర బడ్జెట్‌పై చర్చించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై భట్టివిక్రమార్క ఓ పత్రికాప్రకటనను విడుదల చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా ఈ అంశంపై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి ప్రాధమ్యాలను కేంద్రం అర్థం చేసుకోలేకపోయిందని రాష్ట్ర ప్రభుత్వం విమర్శించింది. కొన్ని రకాల వస్తువులపై కస్టమ్ డ్యూటీని తగ్గిస్తున్నట్లు చెబుతూనే.. కేంద్రం తన సెస్‌లను పెంచుకుందని ఆరోపించింది. ఇలాంటి చర్యల వల్ల రాష్ట్రాలకు న్యాయబద్ధంగా రావాల్సిన పన్నుల వాటా తగ్గిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేసింది.కేంద్ర సౌజన్య పథకాల(సీఎస్ఎస్)ల కింద 2024-25లో కేటాయించిన రూ.4,15,356 కోట్ల కంటే ఈసారి బడ్జెట్‌లో 35.5% నిధులను పెంచి, రూ.5,41,850 కోట్లను కేటాయించడమంటే ఆర్థిక సమాఖ్య సూత్రాలను కేంద్రం తుంగలో తొక్కినట్లయిందని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడింది. సీఎస్ఎస్‌లను అమలు చేసుకోవడంపై రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి ఇవ్వాలంటూ పదేపదే విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, ఈ నిధులను పెంచి, కేంద్రంపై రాష్ట్రాలు ఆధారపడేటట్లు చేస్తోందని విమర్శించింది.ఈసారి కేంద్ర బడ్జెట్‌లో బిహార్ రాష్ట్రానికి వివిధ పథకాల కింద అధిక నిధులను కేటాయించిందని, రెవెన్యూ మిగులుతో ఉండి.. కొన్నేళ్లుగా తక్కువ ద్రవ్యలోటును నమోదు చేసుకుంటున్న తెలంగాణను మాత్రం పట్టించుకోలేదని రాష్ట్ర సర్కారు దుయ్యబట్టింది. ఆర్థిక వనరులను అత్యంత సామర్థ్యంతో వినియోగించుకుంటున్న తెలంగాణను ఈ బడ్జెట్‌లో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించింది. వివక్ష పూరిత విధానం రాష్ట్ర ప్రగతిశీల ప్రయత్నాలు, విజయాలను కుంగదీస్తాయని ఆక్షేపించింది. ఈ చర్య తెలంగాణకే కాకుండా దేశ అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని స్పష్టం చేసింది. సాగునీటి ప్రాజెక్టులకు, నీటి సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని పేర్కొంది. అయినా.. రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టులకు కేంద్రం ఎలాంటి నిధులను కేటాయించలేదని విమర్శించింది. ప్రాజెక్టుల విషయంలో రాష్ట్రానికి ఊతమివ్వకపోగా... నీటి యాజమాన్య చర్యలను నిర్లక్ష్యం చేసిందంటూ మండిపడింది.కేంద్ర బడ్జెట్‌లో బిహార్‌లో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధికి నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రంలోని వరంగల్ విమానాశ్రయాభివృద్ధికి నిధులు కేటాయించకుండా విస్మరించిందని రేవంత్ సర్కారు ఆరోపించింది. హైదరాబాద్‌లో ఉన్న ఒకే ఒక ప్రధాన విమానాశ్రయంపై ప్రయాణికుల భారం పెరిగిందని, కనీసం వరంగల్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తే.. ఈ భారం కాస్త తగ్గేదని అభిప్రాయపడింది. వరంగల్ ఎయిర్‌పోర్టుకు నిధులు కేటాయిస్తే.. రాష్ట్రాభివృద్ధికి దోహదపడేదని పేర్కొంది. రాష్ట్రంలోని కృత్రిమ మేధ(ఏఐ) ఎక్సలెన్స్ కేంద్రాలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఎన్‌వీడియా, ఇంటెల్, అడోబ్ వంటి అంతర్జాతీయ సంస్థలతో రాష్ట్ర ఏఐ మిషన్(టీ-ఎయిమ్) భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుని, దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా రాణిస్తుందని వివరించింది. గతంలో కేంద్రం ప్రకటించిన 3 ఎక్సలెన్స్ కేంద్రాలకు నిధులు కేటాయించకుండా రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించింది. ఉపాధి హామీ పథకంలో రాష్ట్ర ప్రస్తావనే లేదని ఆక్షేపించింది. బడ్జెట్‌లో ఈ పథకానికి కేటాయించిన రూ.86,000 కోట్లు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25)లో కేటాయించిన రూ.89,263 కోట్ల కంటే చాలా తక్కువ అని విమర్శించింది. బడ్జెట్‌లో పేదలు, యువత, రైతులు, మహిళల సంక్షేమాన్ని ప్రస్తావించిన కేంద్రం.. వారిని ప్రోత్సహించే ఎలాంటి కార్యక్రమాలను నిర్దేశించలేదని తెలిపింది.బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్‌డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని, గతంలో కంటే 12% పన్ను ఆదాయం పెరిగినా.. రాష్ట్రంపై చిన్నచూపుతో వ్యవహరించిందని, దీనికి రాజకీయ విభేదాలే కారణమని విమర్శించింది. బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా.. తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆరోపించింది. బిహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యమివ్వడం కక్ష సాధింపు కాదా? అని ఆక్షేపించింది. తెలంగాణకు వివిధ ప్రాజెక్టులకు గాను రూ.1.63 లక్షల కోట్ల సాయం అవసరమని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా.. రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించింది. తలసరి ఆదాయం, వృద్ధిలో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ బడ్జెట్‌లో మొండిచేయి చూపారంటూ మండిపడింది. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, పలు పాలనా అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులందరితో సమావేశమ య్యారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్కలు శనివారం ఉదయం 10:30 గంటల నుంచి రాత్రి 7:45 నిమిషాల వరకు సుదీర్ఘంగా భేటీ అయ్యారు. దాదాపు 9గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో అధికారులు, సిబ్బందిని దూరంగా ఉంచిన మంత్రులు అనేక అంశాలపై మనసు విప్పి మాట్లాడుకున్నట్టు సమాచారం. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపు , ఇటీవల రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కులగణన గురించి సీఎం, మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేలా ముందుకెళ్లాలని, ఇటీవల చేపట్టిన కులగణన రిపోర్టును కోర్టు ముందుంచి బీసీ రిజర్వేషన్ల పెంపునకు ఎలాంటి అడ్డంకి లేకుండా చూడాలని నిర్ణయించినట్టు సమాచారం. ఈనెల 5వ తేదీన అసెంబ్లీని ప్రత్యేకంగా సమావేశపరచి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి తగ్గకుండా రిజర్వేషన్లు కల్పించేలా కేంద్రం చొరవ తీసుకోవాలని తీర్మానం చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది.


# ఇది ప్రజాపాలన కాదు, ప్రజలను వేధించే పాలన

స్పందించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ .ఆకలిచావులు, ఆత్మహత్యల తెలంగాణను పదేళ్ల పాలనతో కేసీఆర్ దేశానికే అన్నపూర్ణగా నిలబెట్టారని తెలిపారు. ఏడాది కాంగ్రెస్ పాలన లో అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణను చేశారని. దుయ్యబట్టారు.అలాగే హైడ్రా , మూసీ ప్రక్షాళన పేరుతో తెలంగాణ రియల్ ఎస్టేట్ ను కుదేలు చేశారని విమర్శలు చేశారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టిన పెట్టుబడులు రాక, మిత్తి కూడా ఎల్లక ఉసురు తీసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో వ్యవసాయ రంగానికి చేయూతనిచ్చి కేసీఆర్ రైతులలో ఆత్మవిశ్వాసం నింపి, వ్యవసాయ రంగానికి వెన్నెముకగా నిలిచారని, కానీ ఏడాది రేవంత్ పాలనలో సాగునీళ్లు లేక , కరెంటు రాక , పంటలు కొనుగోలు చేయక , రైతుభరోసా లేక, రుణమాఫీ గాక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.ఇది ప్రజాపాలన కాదు, ప్రజలను వేధించే పాలన అంటూ.. జాగో తెలంగాణ జాగో అని బీఆర్ఎస్ నేత పిలుపునిచ్చారు. కాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిత్యం మీడియా సమావేశాలు నిర్వహించడమే గాక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ.. ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపిస్తారు. ప్రభుత్వ కార్యక్రమాలపై విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకులపై విరుచుకుపడుతుంటారు. ఈ క్రమంలోనే ఇవాళ ఆత్మహత్యలకు సంబంధించి ఓ దిన పత్రికలో వచ్చిన కథనాలకు ట్విట్టర్ లో పోస్ట్ చేస్తూ.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కేంద్ర బడ్జెట్ నుంచి తెలంగాణకు చిల్లిగవ్వ కూడా తీసుకురాలేకపోయిన సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు, రాష్ట్రం నుంచి ఎన్నికైన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలి. జాతీయ పార్టీలు ఎప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో రుజువైంది. కాంగ్రెస్, బీజేపీ నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే, 16 మంది ఎంపీలు తెలంగాణకు తెచ్చింది అక్షరాలా గుండుసున్నా. సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తున్న బడేభాయ్%-% చోటేభాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయింది. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడే బీఆర్ఎస్‌కు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసిం జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థమైంది. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అంటే ఎంత చిన్నచూపో మరోసారి పార్లమెంట్ సాక్షిగా ఈ బడ్జెట్ రుజువు చేసింది.దేశఖజానా నింపే దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సమాఖ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. సీఎం రేవంత్ 30 మార్లు ఢిల్లీకి వెళ్లింది నిధుల కోసం కాదని, ఢిల్లీకి మూటలు మోసేందుకు వెళ్లారని బడ్జెట్ ప్రతిపాదనలతో తేటతెల్లమైంది. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచి, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు నయాపైసా తీసుకురాలేకపోయారు. ఏడాది పాలనలోనే ఆకలిచావులు, ఆత్మహత్యల రాష్ట్రంగా తెలంగాణను కాంగ్రెస్ మార్చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పదేళ్ల పాలనతో తెలంగాణ ను దేశానికే అన్నపూర్ణగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెడితే దాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. ఏడాదిలోనే అన్నపూర్ణ తెలంగాణను ఆత్మహత్యల తెలంగాణ మార్చేశారని ఎక్స్ వేదికగా కేటీఆర్ ధ్వజమెత్తారు.హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని కేటీఆర్ ఆగ్రహించారు. రియల్ ఎస్టేట్ రంగంపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని కాంగ్రెస్ దెబ్బకు వారు విలవిల్లాడుతున్నారని ఆరోపించారు. పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక, తెచ్చిన అప్పులు చెల్లించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల ఉసురు తీసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయ రంగానికి చేయూతనిచ్చి రైతుల్లో కేసీఆర్ ఆత్మవిశ్వాసం నింపారని, వ్యవసాయ రంగానికి ఆయన వెన్నెముకగా నిలిచారని కీర్తించారు.సీఎం రేవంత్ రెడ్డి పాలనలో సాగునీళ్లు అందక, కరెంట్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ఆరుగాలం పండించిన పంటలు ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని, రైతుభరోసా, రుణమాఫీ అందక అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇది ప్రజాపాలన కాదని, ప్రజలను వేధించే పాలనంటూ చురకలు అంటించారు. జాగో తెలంగాణ జాగో అంటూ రైతులు, ఆటో డ్రైవర్ ఆత్మహత్మలు చేసుకున్న వార్తా పత్రికల క్లిప్పింగులను ట్వీట్‌కు జోడిస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

# బడ్జెట్‌పై బాబు ప్రభావం

రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీళ్లు ఇవ్వాలన్న కేంద్రప్రభుత్వ ఉద్దేశాన్ని గత వైసీపీ ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. గత ఐదేళ్లలో జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రానికి రూ.15 వేల కోట్లు కేంద్రం నుంచి వచ్చినా పనులు పూర్తి కాలేదని విమర్శించారు. శనివారం ఢిల్లీలో మీడియా సమావేశంలో కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీలు కృష్ణప్రసాద్, దగ్గుమళ్ల ప్రసాదరావు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, శ్రీభరత్, జనసేన ఎంపీ ఉదయకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంటులో 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులయ్' అన్న తెలుగు కవి గురజాడ అప్పారావు మాటలను ప్రస్తావించడం తెలుగువారందరికీ గర్వకారణమని రామ్మోహన్‌నాయుడు అన్నారు.మాన్యుఫాక్చరింగ్ రంగాన్ని ప్రోత్సహించేలా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయని, దీనివల్ల ఏపీకి అత్యధిక లాభం జరుగుతుందని తెలిపారు. ఎంఎస్ఎంఈకు కేంద్ర బడ్జెట్‌లో పెద్దపీట వేయడం వల్ల ఏపీకి అత్యధిక లాభం జరుగుతుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో వివిధ పథకాలకు ప్రభుత్వం చేసిన కేటాయింపులలో అత్యధిక భాగం రాష్ట్రానికి వచ్చేలా కూటమి ఎంపీలు అందరం కలిసి కృషి చేస్తామన్నారు. ఉడాన్ స్కీంను పదేళ్లు పొడిగిస్తూ కేంద్రబడ్జెట్‌లో ప్రస్తావించడంపై కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ప్రధాని మోదీ ఉడాన్ స్కీంను పొడిగించారన్నారు. ఏపీని లాజిస్టిక్ హబ్‌గా మార్చాలన్న రాష్ట్రప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఏవియేషన్, ఎయిర్‌కార్గో పరంగా పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ బడ్జెట్‌లో ప్రస్తావించగా, మిగిలిపోయిన సమస్యలను ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.12 వేల కోట్లు ఇవ్వబోతున్నట్లు బడ్జెట్‌లో కేంద్రప్రభుత్వం ప్రస్తావించిందని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటి నుంచి ఒక ఎంట్రప్రెన్యూర్ రావాలన్న సీఎం చంద్రబాబు ఆశయానికి ఊతమిచ్చేలా ఎంఎస్ఎంఈలకు కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో బొమ్మల తయారీ పరిశ్రమను ప్రోత్సహించేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో.. సాకి కింద రాష్ట్రాలకు ప్రత్యేక సాయం కింద ఇచ్చే రుణ కేటాయింపులను రూ.లక్ష కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు కేంద్రప్రభుత్వం పెంచిందన్నారు. దీంతో ఏపీకి అత్యధిక మొత్తంలో వడ్డీరహిత రుణాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ రుణాలతో రాష్ట్రంలో మౌళిక సదుపాయాల కల్పన, పెన్నా-గోదావరి నదుల అనుసంధానం వంటి ప్రాజెక్టులు సాకారమయ్యే అవకాశం ఉందన్నారు. గడిచిన ఏడు నెలల్లో అమరావతికి రూ.15 వేల కోట్లు, హడ్కో ద్వారా రూ.11 వేల కోట్లు వచ్చాయని, వచ్చే నాలుగు ఏళ్లలో కూడా అమరావతికి నిధులు వస్తాయని అన్నారు. బల్క్‌డ్రగ్ పరిశ్రమకు రూ.14 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, స్టీల్‌ప్లాంట్‌కు రూ.11 వేల కోట్లను కేంద్రం ప్రకటించిందని లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. రాష్ట్రంలోని ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మల తయారీని ప్రోత్సహించేలా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు రుణాలను మంజూరు చేసేలా కేంద్రబడ్జెట్‌లో ప్రభుత్వం పెద్దపీట వేసిందని జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయకృష్ణ తెలిపారు.

# దానిపై కేంద్రం ప్రకటన చేసి తీరాల్సిందే



జనాభా లెక్కలు లేమితో వృద్ధికి ఆటంకం కలుగుతుందని చెప్పారు. జనాభా లెక్కలు లేకుండా దేశ సామాజిక, ఆర్థిక పరిస్థితి ఎలా తెలుస్తుందని అడిగారు. ప్రగతిశీల విధానాలకు జనాభా లెక్కలు తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు. జనగణనపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.కాగా, బడ్జెట్‌లో జనాభా లెక్కల సేకరణ కసరత్తుకు ఈసారి కూడా నామమాత్రంగా రూ.574.80 కోట్లు కేటాయించారు. 2024-25 బడ్జెట్‌లో రూ.572 కోట్లు ప్రతిపాదించారు. ఈసారి కూడా స్వల్ప మొత్తంతో సరిపెట్టడాన్ని బట్టి.. జనగణన మరింత ఆలస్యం కానుందని స్పష్టమవుతోంది. నిజానికి 2020-21లోనే ఈ క్రతువు జరగాల్సింది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా అది వాయిదాపడింది.మరోవైపు బడ్జెట్‌పైనా ఎమ్మెల్సీ కవిత సీరియస్ అయ్యారు. తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం.. బోర్డుకు పైసా కూడా కేటాయించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పైసెస్, టీ, కాఫీ, రబ్బర్ బోర్డులకు నిధులు కేటాయించి, పసుపు బోర్డును గాలికొదిలేసిందని విమర్శించారు. నిజామాబాద్ పసుపు రైతులను మోసగించిందని, నిధులు లేని పసుపు బోర్డు ఎలా పనిచేస్తుందని ప్రశ్నించారు. బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన అసమర్థతను మరోసారి నిరూపించుకుందని విమర్శించారు.

## ఇండియన్ ప్రజా
### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా భావన వెన్న నియామకం..



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్): బషీర్ భాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ విలేకరుల సమావేశంలో, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు శ్రీధర్ చేతుల మీదుగా రాష్ట్ర అధికార ప్రతినిధిగా భావన వెన్న కు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భావన వెన్న మాట్లాడుతూ దేశంలో 50 శాతం మహిళలకు రాజకీయాల్లో అవకాశం కల్పించాలని, అదేవిధంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆమె కోరారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన యువ కెరటం అభినందించిన మెట్టుపల్లి ఏలియా....




సంగెం : (శుభోదయం న్యూస్) : సంగెం మండలంలోని పల్లార్గూడ గ్రామానికి చెందిన అజ్మీర నితిన్ కుమార్ , తండ్రి, అజ్మీర సాంబయ్య పోచమ్మ తండకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపిక అయినారు ఇటీవల ఓ సిటీలో జిల్లాస్థాయిలో నిర్వహించిన కబడ్డీ క్రీడలలో పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు సంగెం మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు పెల్లి ఏలియా తెలిపారు. ఈనెల 4వ తారీఖు నుండి ఏడవ తారీకు వరకు జరిగే 71 వ సీనియర్ స్టేట్ కబడ్డీ క్రీడల్లో నితిన్ పాల్గొంటున్నారని ఏలియా పేర్కొన్నారు.

## బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చెవ్వ మొగిలి ఎంపిక



పరకాల నియోజకవర్గం, శుభోదయం న్యూస్ :తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సంఘం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన చెవ్వ మొగిలి యాదవుని నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలియజేశారు తమకుల సంఘాలలో ఉన్న కులాలను చైతన్య పరుస్తూ వారి హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తున్న మొగిలిని గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు అనంతరం చెరువు మొగిలి యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర అధ్య యాదగిరి గౌడ్ క్షు,లు ,ప్రతాపగిరి విజయ్ కుమార్ కి కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మోహన్ కి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్ కి, తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లపు సమ్మయ్యకి తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నూతన కంటి ఆనందం కి తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈరోజు బిక్షపతి తెలంగాణ ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ బింకర్ అశోక్ కి తెలంగాణ మేదరి సంఘం అధ్యక్షులు, జెర్రీ గల శ్రీనివాస్ కి నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాస మల్ల బాలకృష్ణ కి తెలంగాణ సంచార జాతుల సంఘం అధ్యక్షులు తీపిరిశెట్టి శ్రీనివాస్ కి తెలంగాణ గంగిరెద్దుల సంఘం అధ్యక్షులు జిడ్డు కనకయ్యకి తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మం పాటి వెంకటేశ్వర్లకి దాసరి సంఘం అధ్యక్షులు కాజీపేట వెంకట్రావు నరసయ్య కి యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కేదార్ యాదవ్ కి ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బయ్య స్వామికి లీగల్ అడ్వైజర్ ప్రతాపగిరి బిక్షపతి కి గంగపుత్ర సంఘం నాయకులు వర్గం బక్కం రామ్మోహన్ కి బండి మహేందర్ గౌడ్ కి కటకం విజయ్ కుమార్ కి చింత నాగరాజుకి ఏనుగు తల యాదగిరి కి ప్రతాప్ దగ్గరికి కడప మహేష్ కి గోగి కార్ క్రాంతి కుమార్ కి బితి రాజుకి కర్రు రాజేందర్ కి పల్లెకు శ్యాం కుమార్ కి బొంత కాంతంకి బక్కతో రాజు కి బొమ్మిడి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## విషపూరితమైన కొనో కార్పస్, బ్లాక్ బోర్డ్ డెవిల్ (ఏడు ఆకుల) చెట్లను తొలగించాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి - శ్రీనివాస్ మంచిర్యాల జిల్లా శుభోదయం న్యూస్:ఈరోజు మందమర్రి మండలంలోని ఎంపీడీవో గారికి మండల లలో గ్రామాల్లో మరియు వివిధ పాఠశాలల పరిధిలో ఉన్నటువంటి విషపూరితమైన కోనో కార్పస్ మరియు బ్లాక్ బోర్డ్ డెవిల్ (ఏడు ఆకుల) చెట్లను తొలగించాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్ మరియు రేగుంట క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ... ప్రజలకు మరియు విద్యార్థులకు గాలి ద్వారా హానికరమైన వాయువులను వెదజల్లే కోను కార్పస్ మరియు బ్లాక్ బోర్డ్ డెవిల్ (ఏడు ఆకుల) చెట్లను మండలంలో మరియు మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో పెద్ద ఎత్తున పెంచడం జరిగిందని, ఈ చెట్ల నుండి విడుదలయ్యే గాలి ప్రజల ఊపిరితిత్తులకు ప్రమాదకరమైందని ఇప్పటికే ఈ చెట్లను చాలా ప్రాంతాల్లో నిషేధించడం జరిగిందని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించేటువంటి కొనో కార్పస్,బ్లాక్ బోర్డు డెవిల్ చెట్లను వెంటనే తొలగించేలా వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులకు అదే విధంగా పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలని కోరడం జరిగింది...

## నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ స్ఫూర్తికి ప్రమాదకరం...
### - ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి - శ్రీనివాస్శుభోదయం న్యూస్: మంచిర్యాల జిల్లా:ఈరోజు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మందమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,ఈనెల 9,10 తేదీలలో హైదరాబాదులో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జాతీయ విద్యా విధానం దేశంలోని పేద బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ విద్యార్థుల ఉన్నత చదువులకు గొడ్డలి పెట్టు లాగా మారిందని,కేంద్ర ప్రభుత్వం విద్యా విధానాన్ని పూర్తిగా కాషాయీకరణం చేయాలనే దురుద్దేశంతోనే నో డి టెన్షన్ విధానాన్ని రద్దు చేసిందని ఇది పాఠశాల స్థాయిలో విద్యార్థుల ఎదుగుదలకు ఎంత మాత్రం సరైనది కాదని అన్నారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయాల స్థాయిలో రాష్ట్రాలకు ఉన్న అధికారాలను తొలగించే విధంగా వి సీ ల నియామకాన్ని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నటువంటి యుజిసి సంస్థ చేతులకు తీసుకోవడం అంటే అది పూర్తిగా రాష్ట్రాల హక్కులను హరించడమే అని,అంతే కాకుండా ఆర్ఎస్ఎస్ భావాజాలం విశ్వవిద్యాలయాల పైన రుద్దే కుట్ర జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, ప్రణయ్,సాయి, అభినయ్, గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది...

## బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా నిలిచిన......
### బిఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



బిఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా (శుభోదయం న్యూస్) : అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాలమేరకు సూచనమేరకు కన్నాయిగూడెం మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య గారి ఆధ్వర్యంలో కన్నాయిగూడెం మండలం కన్నాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయిన పూనేం పాపారావు గారు ఇటీవలే మృతి చెందగా ఈరోజు దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలు మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఐదు వేల రూపాయిలు ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు వీరివెంట బిఆర్ ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఆలం ప్రభాకర్ కన్నాయిగూడెం మండల ఉపఅధ్యక్షులు చిలుముల రాంబాబు బుట్టాయిగూడెం గ్రామ అధ్యక్షులు సునారికాని సుధాకర్ సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ దుర్గం నారాయణ కావిరి సంతోష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య పూజారి కిషోర్ మఠం వెంకటేష్ శ్రీరాముల వెంకన్న మఠం శ్రీనివాష్ బొగ్గుల శ్రీరామ్ బొగ్గుల బక్కయ్య శ్రీరాముల సందీప్ కోడె లక్ష్మినారాయణ పూనెం బుచ్చరావు కావిరి సమ్మయ్య సునారికాని మల్లయ్య బిఆర్ ఎస్ వి జిల్లా నాయకులు దుర్గం రాజుకుమార్ జనగాం రవీందర్ కుమ్మరి దుర్గారావు నర్సింహా రావు జాడి రాజాబాబు కావిరి నర్సింహా రావు జనగాం లక్ష్మిపత్తి కన్నాయిగూడెం సోషల్ మీడియా కావిరి అంజన్ రావు తదితరులు పాలుగోన్నారు.

## కొమురంభీం పోరాటం దేశానికే స్ఫూర్తి...
### కొమురం భీం విగ్రహావిష్కరణలో పాల్గొనడం నా అదృష్టం
### బిఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి



(శుభోదయం న్యూస్): ఆనాడు అనేక జాతులను మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో జాతులు, మనుషులు వారి హక్కుల కోసం బ్రిటిష్ వాళ్లతో కొమురం భీం చేసిన పోరాటం దేశానికి స్ఫూర్తిగా నిలిచిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలోమంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ఆదివాసీ హక్కుల కోసం జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. తమ దేవుడిని ప్రతి రోజు చూడాలనే తపన, ఆలోచనతో గిరిజనులు కన్నాయిగూడెంలో కొమురంభీం ఆవిష్కరణకు శ్రీకారం చుట్టడం గొప్ప విషయమన్నారు. గొప్ప యోధుడిగా కీర్తిఘడించిన కొమురంభీం పేరు లేకుండా తెలంగాణ ఉద్యమం ముందుకు నడువలేదని అన్నారు. కొమురంభీం, చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించి కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సిద్ధించారని ఆయన గుర్తు చేశారు. కొమురంభీం ఉద్యమ స్ఫూర్తిని ఏనాడు మరిచిపోలేనిదని, ఆయన స్ఫూర్తి మనకు భవిష్యత్ తరాలకు ముందుచూపుగా నిలుస్తుందని, దశ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. మహనీయుడి విగ్రహావిష్కరణలో పాల్గొనడం తన అదృష్టమని అనే అన్నారు.

## అమీన్పూర్ మండల బీజేపీ పట్టభద్రుల ఎన్నికల కన్వీనర్ సముద్రాల రాకేష్ గుప్త జన్మదిన వేడుక




అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)మండల బీజేపీ పట్టభద్రుల ఎన్నికల కన్వీనర్ సముద్రాల రాకేష్ గుప్త గారి పుట్టినరోజు వేడుకలు మండల కార్యాలయంలో మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ గౌడ్, మెహర్ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, రామ్ కిషన్, రాజు గౌడ్, కుమార్ గౌడ్, రంజిత్, భైరవ, నాగరాజు, ఐ ర్ సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ప్రాంతంలో అతిపెద్ద దాసా ఆంజనేయ విగ్రహ నిర్మాణం పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) దేశంలోనే అతిపెద్ద దాసాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన.రాముడు నడిచిన నేలగా గుర్తింపు పొందిన రామగుండం ప్రాంతంలో దేశంలోనే అతిపెద్ద దాసాంజనేయ విగ్రహ నిర్మాణానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ దంపతులు శంకుస్థాపన చేశారు.వసంత పంచమి సందర్భంగా 108 అడుగుల దాసాంజనేయ స్వామి విగ్రహాన్ని ఎనిమిది కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్నారు.రామగుండం ప్రాంతంలో ఇప్పటికే రాముని



గుండాల పేరిట ఆధ్యాత్మిక కేంద్రం ఉండగా, ఇటీవల 1800 సంవత్సరాల క్రితం నాటి పురాతనఆంజనేయస్వామి విగ్రహం బయల్పడింది.ఈ క్రమంలో అవిగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ ప్రాంతంలో 108 అడుగుల దాసాంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించటతో పాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి చూపిస్తాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో స్మారక అడ్లూరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి,(శుభోదయంన్యూస్)అంతర్గాం మండలం అకెనపల్లి గ్రామంలో కీ,,శే,, అడ్లూరి బక్కయ్య - జ్యోతమ్మ గార్ల స్మారక అడ్లూరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ అడ్లూరి బాణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ స్మారక పోటీల్లో 20 జట్లు పాల్గొనగా అతిథులు రామగుండం సి.ఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్.ఐ వెంకట్, వెటర్నరీ డాక్టర్ అడ్లూరి పరిమళ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించి ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఉన్నంతంగా ఎదిగి గ్రామానికి తద్వారా దేశానికి మంచి పేరు తీసుకురావాలని దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉంటుందని యువకులు పెడదారి పట్టకుండా వ్యసనాలకు లోన్ కాకుండా ఆదర్శంగా నిలవాలని మరియు కనిపించి పెద్ద చేసి గొప్ప స్థాయిలో ఉండేలా కృషి చేసిన తల్లిదండ్రులను స్మరించుకోవడం వారి స్మారకార్థం వాలీబాల్ టోర్నీ నిర్వహించి స్మరించుకోవడం గొప్ప విషయమని గురువులతో పాటు సమాజాన్ని మార్చగల గొప్ప వ్యక్తులు తల్లిదండ్రులని ఒక మాటలో చెప్పాలంటే వాళ్ళు ప్రత్యక్ష దైవాలని కొనియాడారు అనంతరం విజేతగా నిలిచిన ఆకెన్ పల్లి జట్టుకు విన్నర్ కప్ తో పాటు పదివేల రూపాయలు, రన్నర్ నిలిచిన సుల్తానాబాద్ జట్టుకు రన్నర్ కప్ తోపాటు,ఐదువేల రూపాయలతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అడ్లూరి బాణయ్య, కరుణాకర్, సుధాకర్, గ్రామ ప్రజలు, క్రీడాకారులు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు

## మార్కండేయ కాలనీలో హక్స్ అండ్ కండిల్స్ షాప్ ప్రారంభోత్సవం
### ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) గోదావరిఖని లక్ష్మీ నగర్ ఈ అబ్జి చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ సమత గారు మరియు అదిశ్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు మార్కండేయ కాలనీలో



హక్స్ అండ్ కండిల్స్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రెబెల్ కట్ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్)మండల పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని తనకి చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ధరణి పై ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డితో సమీక్ష నిర్వహించారు.సిబ్బంది తో మాట్లాడి పెండింగ్ లో ఉన్న అప్లికేషన్ లను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు,మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు,కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు.రిజిస్ట్రేషన్ లు వెంటనే పూర్తి చేయాలి.ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారుకుల ధ్రువీకరణ మరియు సేవలను వెంటనే పరిష్కరించాలి.కళ్యాణ లక్ష్మి మరియు షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి.సిబ్బందితో మాట్లాడి పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

## రాష్ట్రస్థాయి బహుమతి సాధించిన సన్వే స్కూల్ విద్యార్థిని




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ) :- ఆదివారం రోజు హైదరాబాద్ లోని విశ్వం ఎడ్యుటెక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సన్ వే స్కూల్ విద్యార్థిని అబాకస్ సీనియర్ లెవెల్ కేటగిరి 5 లో ఎం. శరణ్య రెండవ బహుమతి సాధించింది. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనది. ఈ పోటీలకు విశ్వం ఎడ్యు టెక్ %జజూ% హరిచంద్, డైరెక్టర్ సతీష్ మరియు వినాయక్ గారు పాల్గొన్నారు. జాతీయస్థాయి పోటీకి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు %u%. నాగ పరమేశ్వరరావు మరియు కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ అభినందించారు

## శంకర్‌పల్లి శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



శుభోదయం న్యూస్ ప్రతినిధి/ శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శిశు మందిర్ స్కూల్ లో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో మూడు అడుగుల ఎత్తు, రెండున్నర క్వింటాళ్ల బరువు గల నూతన సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. 55 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డా. జయప్రకాష్, రామ్మోహన్, కార్యదర్శులు శ్రీపాల్ రెడ్డి, గోపాల్, కోశాధికారులు విశ్వనాథ్, దిలీప్, సాంగ్ పెద్దలు సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ దామోదర్ రెడ్డి, జిల్లా సహా కార్య వాహ నర్సింలు, నాగిరెడ్డి, అచ్చిరెడ్డి, కనకయ్య, పాఠశాల మాతాజీల బృందం, పోషకులు పాల్గొన్నారు.

## సంపన్నులకు దోచిపెట్టే విధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకించాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) ఈనెల ఒకటిన కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం, శ్రామిక భవన్ నుండి మెయిన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విదమైనదిగా ఉన్నదని అన్నారు. విద్య,వైద్యం,రైతు,సంక్షేమం తదితర రంగాలను ఈ బడ్జెట్ విస్మరించిందని అన్నారు. ఈ బడ్జెట్ సామాన్యులను దోచి సంపన్నులకు పెట్టినట్టు ఉందని అన్నారు. ఇలాంటి బడ్జెట్ తో పేదలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు. ఇప్పటికైనా బడ్జెట్ ను సవరించాలని, ప్రాధాన్యత రంగాలకు అధిక కేటాయింపులు జరిగేలా చూడాలని లేని పక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి,గోదావరిఖని పట్టణ కార్యదర్శి ఎ.మహేశ్వరి, కమిటీ సభ్యులు వి.నాగమణి లతోపటు నవీన్,భాస్కర్,అనూష,రజిత,మనెమ్మ,అరుణజ్యోతి,సరిత,లక్ష్మీ, లావణ్య,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## 25 వ డివిజన్ లో అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, 25వ డివిజన్ చంద్రబాబు కాలనీలో ని, అంగన్వాడి కేంద్రంలో సోమవారం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ ఆధ్వర్యంలో పిల్లలకు అక్షర అభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ గౌరవ అధ్యక్షులు పెద్దంపేట్ శంకర్ గౌడ్, సంస్థ ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ చింతలపల్లి కిషన్ రావు, ఏఎస్ఐ డాక్టర్ బాయ్ శ్రీనివాస్ హాజరై




పిల్లలకు అక్షర అభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అతిధులు మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లు, ఆయలు అందిస్తున్న సేవలు వెలకట్టలేమని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో రెండు సంవత్సరాలు దాటిన పిల్లలను చేర్పించినట్లు అయితే పిల్లలను అన్ని రకాల ఎదుగుదల ఉంటుందన్నారు. ఇంగ్లీషు బోధన ఎల్కేజీ యూకేజీ విద్యను , మూడు సంవత్సరాల పిల్లలకు ఎల్కేజీ నాలుగు సంవత్సరాల పిల్లలకు యూకేజీ విద్యను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో అందించడం జరుగుతుందని, ఒక పూట సంపూర్ణ భోజనం తో పాటు పిల్లలకు సాయంత్రం 4 గంటల వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అందించటం జరుగుతుంది అని తెలిపారు అందరూ తమ తమ చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సెక్టార్ సూపర్వైజర్ మమత,అంగన్వాడి టీచర్ బి. భాగ్యలక్ష్మి, ఆయా ఎల్.ఆర్ ఈశ్వరి తోపాటు పిల్లల, తల్లులు పాల్గొన్నారు.

## వసంతపంచమి రోజు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) వసంతపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్ టి పి సి పర్మనెంట్ టౌన్షిప్ లోని డి టైప్ క్వాటర్ అంగన్వాడీ కేంద్రం లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. రామగుండం అర్బన్ సి డి పి ఓ గారి ఆదేశాలమేరకు అంగన్వాడీ టీచర్ కే సుజాత




అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకురాలు పుష్ప, యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి, పేరెంట్స్ మిట్టపెల్లి మౌనిక, జీల మౌనిక,సతీష్, జిమ్మిడి పద్మ, కృష్ణ స్వామి, పి పద్మ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్








వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోనీ కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోతుల బెడదతో ఇబ్బంది ఉందని చెప్పడంతో వెంటనే స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. వంటశాలను పరిశీలించారు,అనంతరం వండిన అన్నంని పరిశీలించారు,వంట చేసే సమయంలో వంట గదిని శుభ్రగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు సరిపడా పప్పు ఇవటం లేదని సంబంధిత టీచర్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో జితేందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజకవర్గంలో పర్యటించిన ఎంఎల్ఏ పోచారం ఆగ్రో చైర్మన్ కాసుల



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : వసంతపంచిమి సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు. బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు





నిర్వహించారు. బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పోచారం, కాసుల బాలరాజు, పోచారం శంభు రెడ్డి.. ఈ పూజ కార్యక్రమాలలో ఎఎంసి వైస్ ఛైర్మెన్ యామ రాములు, మాజీ ఎంపీపీ లు రఘు విజయ్ ప్రకాష్,సొసైటి ఛైర్మెన్ కొల్లి గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శశి కాంత్,శంకర్,గంగాధర్,సందీప్ పాటిల్, దుంపల రాజు, కోరిమే రఘు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## శివనగర్ గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



జిన్నారం : (శుభోదయం న్యూస్)జిన్నారం మండలం శివానగర్ గ్రామ పరిధిలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో ఆలయ నిర్వహకులు గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి జిన్నారం వెంకటేష్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని ఆలయ నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు స్థానిక నాయకులు శివానగర్ గ్రామ ప్రజలు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య గన్ మెన్ మృతి..!



శుభోదయం ప్రతినిధి శంకర్పల్లి : బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య గన్ మెన్ మృతి చెందిన సంఘటన బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకెళితే శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ గ్రామానికి చెందిన ముత్తంగి శ్రీనివాస్ (34) సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం ఎలిమెల గ్రామంలో ఆదివారం బీరప్పల జాతర ఉండటంతో అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. ఆదివారం జాతర ముగించుకొని రాత్రి శంకర్ పల్లి మండలం బుల్కాపూర్ గ్రామానికి వస్తుండగా కొండకల్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రభుత్వాల లంచనాలతో అంతక్రియలు ఈరోజు జరిపినారు. ఈ మేరకు మోకిల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం భారీగా తరలి వచ్చిన ఎమ్మెల్యే అసమ్మతి వర్గం



మోత్కూరు మండల రిపోర్టర్( శుభోదయం న్యూస్) : కాంగ్రెస్ కార్యకర్తల జోలికి ఎవరొచ్చినా ఊరుకునే ప్రసక్తే లేదని వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నారు. సోమవారం స్థానిక ఎల్ ఎన్ గార్డెన్ లో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం, సన్మానం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో నికార్సైన కార్యకర్తలు ఉన్నారని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కొందరు కాంగ్రెస్ లోకి వచ్చి పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేయదని, అధైర్య పడవద్దని తెలిపారు. కార్యకర్తలు లేకుంటే పార్టీ కూడా ఉండదన్నారు. నియోజకవర్గానికి తన కార్పొరేషన్ నుంచి అత్యధిక నిధులు మంజూరు చేయించి షెడ్యూల్ కులాల వారి సంక్షేమానికి పాటుపడతానన్నారు. తనను అణచాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని, ఎంత తొక్కితే అంత ఎదిగి పెద్ద పదవిని పొందుతానని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. బెదిరింపులకు భయపడవద్దని కష్టపడ్డ వారికి బి ఫామ్ వస్తుందని, వారికోసం తాను ప్రచారం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ప్రీతంతో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకమైన పైళ్ళ సోమిరెడ్డిని, నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను సన్మానించారు. ఎమ్మెల్యే అసమ్మతి వర్గం భారీగా తరలివచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాష్ట్ర నాయకులు వల్లంభట్ల పూర్ణచందర్ రావు, పర్రెపాటి యుగంధర్, రాష్ట్ర మహిళా నాయకురాలు కాసోజు శంకరమ్మ, సూర్యాపేట జిల్లా బాధ్యులు యోగానందచారి, కె వెంకన్న, ఎన్ అంజయ్య, ఆర్ రమేష్, జి నాగరాజు, బి శ్రీకాంత్, టి సత్తయ్య, సిహెచ్ అంబేద్కర్, జి స్వామి తో పాటు 9 మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు వినతి పత్రం



మోత్కూర్ మండల రిపోర్టర్ ( శుభోదయం న్యూస్ ): శ్రీ చైతన్య స్కూల్పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేశ్ సోమవారం మండల విద్యాధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మోత్కూరులో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ కన్స్ట్రక్షన్ పూర్తికానిది పర్మిషన్ ఎలా ఇస్తారని అన్నారు. కార్పొరేట్ తరహాలో విద్య బోధిస్తామని, కరికులం ఐఐటీ పేరుతో ప్రజలను శ్రీ చైతన్య యాజమాన్యం మోసం చేస్తుందని మండిపడ్డారు.

## రోడ్డు పనులను పరిశీలించిన సామేలు



మోత్కూరు మండల రిపోర్టర్( శుభోదయం న్యూస్ ): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు రహదారి పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. రోడ్డు మరమ్మతులు పనులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి బాలరాజు, మాజీ కౌన్సిలర్ వెంకన్న, నాయకులు వేణు, శ్రీరాములు, అనిల్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ ను ఆవిష్కరించిన రావినూతల కోటయ్య



కనిగిరి రిపోర్టర్ జి ప్రసాదరావు (శుభోదయం న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ పురస్కార గ్రహీతగౌ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7 న హైదరాబాదులో జరుగు లక్షల డప్పులు వేల గొంతులు ప్రపంచంలోనే అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ కనిగిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రావినూతల కోటయ్య కోరారు. ఇందులో భాగంగా లక్షల డప్పుల వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. కనిగిరి పట్టణం లోని పార్క్ సెంటర్ లో ఉన్న బాబూజగజ్జీవన్ రావు విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా నేలపాటి రాజు మాదిగ,కనిగిరి ఇంచార్జి రావినూతల కోటయ్య మాదిగ అద్వర్యంలో పిబ్రవరి 7వ తేదీన జరిగే లక్షల డప్పులు వేల గొంతులు పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హనుమంతుని పాడు ఇంచార్జి జుటికే రామయ్య, ఎమ్మార్పీఎస్ వెలిగండ్ల మండల అధ్యక్షులు గూడూరి శేఖర్ మాదిగ, వెలిగండ్ల మండల ఉపాధ్యక్షులు పల్లెపోగు యోహాను మాదిగ, వెలిగండ్ల మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరకుంట రాజు మాదిగ,%జూఌ% పల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గంగవరపు రోజేష్ మాదిగ,జుటికే యేసేబు మాదిగ,మహిళా మండలి లీడర్ మువ్వా జయమాణిక్యం మాదిగ,వంగేపురపు జీవరత్నం మాదిగ,గోచిపాతల చిన్న బాబు మాదిగ, సగిలి చిట్టి బాబు మాదిగ, చల్లగాలి వెంకటయ్య మాదిగ, సగిలి ఓబులేసు మాదిగ, లక్కిపోగు మరియన్న మాదిగ,కోలా విలియం మాదిగ ,కొదమల శామ్యూల్ మాదిగ, కొదమల పెద్ద జార్జ్ మాదిగ,బాలసాని యేసు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదిగ మాట్లాడుతూ హైదరాబాద్ కు ప్రతి మాదిగ కుటుంబం నుండి ఒక్కరు డప్పుతో బయలుదేరి లక్షల డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ఉద్యమ ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## చిత్రలేఖన పోటీలలో సింగరాయకొండ బాలికలు




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):జనవరి 24వ తేదీన ఒంగోలులో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన చిత్రలేఖన పోటీలలో సింగరాయకొండ బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు చిరంజీవి కే.సౌమ్య మరియు జి.జస్మితలు జిల్లా స్థాయిలో 6 నుండి 10వ తరగతి విద్యార్థుల స్థాయిలో జిల్లాస్థాయి ప్రథమ బహుమతి మరియు కన్సోలేషన్ బహుమతులను సాధించడం జరిగింది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం వారికి బహుమతి ప్రధానం జరిగింది. బహుమతులు సాధించిన విద్యార్థినులని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు.అలాగే వారికి ప్రోత్సాహాన్ని శిక్షణను ఇచ్చిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు జేవి సుబ్బారావును పాఠశాల సిబ్బంది అభినందించారు.

## అయోడిన్ మీద అంగన్వాడి సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యం లో సింగరాయకొండ మండలాల అంగన్వాడి సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు ను సోమవారం సీడీపీఓ మల్లీశ్వరి, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ స్తానిక గీత మందిరం లో ప్రారంబిచటం జరిగింది.ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతు సంస్థ నుండి ప్రకాశం జిల్లాలో సుమారుగా 40 గ్రామాలలో ఉన్న వయోజన బాలలు, గర్భిణీ, బాలింతలు మరియు ఇతర స్త్రీలు కి అయోడిన్ మరియు ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు మీద అవగాహణ కార్యక్రమాలు తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే వీధి నాటకాలు సంస్కృతిక కార్యక్రమాలు ద్వారా 40 గ్రామాలలో అవగాహణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమాలు కి ట్రైనర్ గా రిమ్స్ మెడికల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, అయోడిన్ లోపనివారణకు ఏమీ జాగ్రత్తలు తీసుకోవాలి అనే దానిమీద అంగన్వాడి సిబ్బందికి శిక్షణా ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజర్ లు, ఆషా వర్కర్స్ మరియు సంస్థ సిబ్బంది బాపట్ల దివ్య, రంగలక్ష్మి, అరుణ జ్యోతి మరియు రేవతి పాల్గొనటం జరిగింది.


## భార్యను చంపిన భర్త



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోనే రాతన కొత్తూరు గ్రామం లో సోమవారం ఉదయం షేక్ మా బున్నీ (35) అనే మహిళ ను ఆమె భర్త షేక్ అక్బర్ బాషా హత్య చేసినట్లు మృతురాలు తల్లి కాసింబి తెలిపారు. మృతురాలు తల్లి కాసింబి ఇచ్చిన వివరాల మేరకు రాతన కొత్తూరు కు చెందిన షేక్ బాబున్ని కు చెన్నంపల్లి గ్రామానికి చెందిన అక్బర్ భాష తో 15 సంవత్సరాల క్రితం వివాహం కావడం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు కూడా జన్మించారు. అయితే అక్బర్ భాష సైకోగా మారడంతో భర్తను వదిలేసి గత 8 సంవత్సరాల నుండి ఆమె పుట్టినిల్లు అయినా రాతన కొత్తూరు గ్రామంలోని తల్లిదండ్రుల వద్ద జీవనం కొనసాగిస్తుంది. సోమవారం ఉదయం తమ తల్లిదండ్రులు వ్యవసాయ తోటలో వేరుశనగ పంటకు వ్యవసాయ బోరు నుండి నీళ్లు కడుతూ ఉండగా అక్బర్ బాషా అక్కడికి వచ్చి షేక్ మాబన్నీ ను పిడి బాకుతో పొడవడంతో అక్కడక్కడే ఆమె మృతి చెందారు. దీంతో తుగ్గలి ఎస్సై కృష్ణమూర్తి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## నారాయణ ఒలంపియాడ్లో వసంత పంచమి వేడుకలు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): స్థానిక కందుకూరులోని కోవూరు రోడ్ లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో సరస్వతీ దేవి పూజా కార్యక్రమం వేదమంత్రాలతో వేద పండితుల ఆశీర్వచనంతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా పాఠశాలలో చేరే విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.ఎం సుభాని గారు పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజు ఎంతో శ్రేష్టమైనదని భక్తిశ్రద్ధలతో సరస్వతీ దేవిని మనస్ఫూర్తిగా మనసా వాచా కర్మణా ప్రార్థిస్తే అమ్మవారి కరుణాకటాక్షములు అందరికీ సిద్ధిస్తాయని శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని, తల్లిదండ్రులకు పాఠశాలకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నారాయణ పాఠశాల ఏజీఎం పెద్దిరెడ్డి గారు ఆర్ఐ విజయలక్ష్మి గారు, డీన్ రాము గారు, ఈ ఛామ్స్ వైస్ ప్రిన్సిపల్ ఆషా క్రాంతి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన- దామచర్ల సత్య ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని పిలుపు



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- విజయవాడ పశ్చిమ ప్రాంత నియోజకవర్గం ఇన్చార్జిగా రాష్ట్ర మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ (సత్య) నియమితులైనట్లు పార్టీ శ్రేణులు సోమవారం పేర్కొనడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ పార్లమెంట్ భవన్లోని కేశినేని నాని కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో దామచర్ల సత్య మాట్లాడుతూ..ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ జనసేన నాయకులు రాజేష్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ ఇతర కూటమి బూత్ నెంబర్లు యూనిట్ ఇన్చార్జిలు ఈ సమావేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో అత్యంత వైభవంగా జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమం





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాఘ శుద్ధ పంచమి రోజున శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా 100 మంది చిన్నారులు వారి తల్లిదండ్రుల తో అక్షరాభ్యాసం చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, చిన్నారుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సెండ్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో అబాకస్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు




కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): ఉలవపాడు మండల పరిధిలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో నుంచి ఇద్దరు విద్యార్థినీ విద్యార్థులు అబాకాస్ జిల్లాస్థాయి పోటీలకు వెళ్ళగా జిల్లా స్థాయి లో నుండి మొదటి బహుమతి సాధించినమా 1వ తరగతి విద్యార్థి ఎస్ డి స్టార్ జూనియర్ లెవల్-1లో మసూద్ అహమ్మద్ మొదటి బహుమతిని పొందగా,రెండో బహుమతి సీనియర్ లెవల్-4లో మా 5వ తరగతి విద్యార్థి దాసరి హరికీర్తి ద్వితీయ బహుమతి సాధించి. కైవసం చేసుకున్నారు. వీళ్ళిద్దరని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ వర్గీస్ పిల్లల్ని అభినందించారు. ఈ సందర్భంగా పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులుగా, మేము మా పిల్లలకు ఉత్తమ విద్య మరియు గణితంలో బలమైన పునాదిని అందించడానికి కృషి చేస్తాము. అయినప్పటికీ, కొంతమంది పిల్లలు గణిత భావనలతో పోరాడుతున్నారు, ఇది నిరాశ మరియు విశ్వాసం లోపానికి దారితీస్తుంది. ఇక్కడే అబాకస్ నేర్చుకోవడం గణనీయమైన మార్పును కలిగిస్తుంది ఆయన పిల్లలకు తెలియజేశారు.

## ఎద్దులు మెరిసె.. యజమాని మురిసె



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : కానుకమాత తిరనాళ్ల సందర్భంగా స్థానిక సెయింట్ జోసెఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గత వారం రోజులుగా రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి పశువుల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. పోటీల్లో చివరి రోజు సోమవారం నిర్వహించిన సీనియర్ విభాగంలో జరిగిన ఎడ్ల పోటీలు ఉత్కంఠగా సాగి తెలంగాణ రాష్ట్ర హుజూర్ నగర్ కు చెందిన ఎస్ సురేందర్ రెడ్డి ఎఎస్పీ , నంద్యాల జిల్లా పెద్ద కొట్టాలకు చెందిన కేశవరెడ్డి ఎడ్ల జత 2400 అడుగుల దూరంలోకి విజేతగా నిలిచి రూ. 1,25,000 ప్రథమ బహుమతి సాధించింది. అలాగే మేకా కృష్ణమూర్తి (విజయవాడ) మక్కెన కోటేశ్వరరావు ( టంగుటూరు ప్రకాశం జిల్లా) ఎడ్ల జత 2165.3 అడుగుల దూరం లాగి రూ. 1,00,000 ద్వితీయ బహుమతి, గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన పులగం తిష్వాన్రెడ్డి ఎడ్ల జత 2140 అడుగుల దూరం లాగి రూ. 80,000 తృతీయ బహుమతి సాధించాయి. అలాగే అత్తోట శిరీష చౌదరి బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం కు చెందిన ఎడ్ల జత నాలుగో బహుమతి సాధించాయి. విజేతలకు కానుకమాత కోడెగిత్తల బల ప్రదర్శన పోటీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

## సమస్యలేవైనా సమిష్టిగానే ఉంటాం!

### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బక్క తిరుమల రావు వెల్లడి

టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- సమస్యలు ఏమైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలంతా ఒక్కటిగానే ఉంటామని అది నిరూపితమైందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బక్క తిరుమల రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బొమ్మల సెంటర్లోని ఎమ్మార్పీఎస్ ఫ్లెక్సీ ని సోమవారం స్థానిక పంచాయతీ సిబ్బంది తొలగించడం జరిగిందని అదేవిధంగా తిరిగి నెలకొల్పడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో తమ తప్పు తెలుసుకొని పంచాయతీ అధికారులు తిరిగి నెలకోల్పడం ఈ ప్రాంత ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సమైక్యతకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. ఈ క్రమంలో తమకు మద్దతును ప్రకటించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## అల్లిపల్లి మరియ తల్లీ పుణ్యక్షేత్రంను దర్శించుకున్న శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ దంపతులు



నూజివీడు ప్రతినిధి ఫిబ్రవరి 3. శుభోదయం న్యూస్: ఏలూరు జిల్లా చింతల పూడి మండలం అల్లిపల్లిలో ఘనంగా జరుగుతున్న మహిమ గల తల్లి అల్లిపల్లి మరియతల్లి మహోత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ దంపతులు..అల్లిపల్లి మరియతల్లి పుణ్యక్షేత్ర డైరెక్టర్ మరియు విచారణ గురువులు అయినా . మరియజోజి రాయ్ గారు రోషన్ కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు,. అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ...ఈ పుణ్యక్షేత్రం ను సందర్శించడం చాలా అదృష్టం అని, ఇక్కడికి వచ్చి వెళ్ళేవారిలో చాలా జాయ్ కన్పిస్తుంది, ఈ పుణ్యక్షేత్రం ఇంత అభివృద్ధి జరగడానికి ఇంతగా కృషి చేసిన . మరియాజోజి రాయ్ ని అభినందిస్తున్నాను అని అల్లిపల్లి అంటే మరియాజోజి గారని కొనియాడారు, ఇక్కడకు వచ్చినవారందరు కూడా తల్లి ఆశీస్సులు తీస్కుని జాగ్రత్తగా ఇంటికి వెళ్ళండి అని తెలియజేసారు. పోలీసు వారు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్, రవీంద్ర చింతలపూడి సబ్ ఇన్స్పెక్టర్, కుటుంబరావు గార్ల పర్యవేక్షణలో సక్రమంగా విధులు నిర్వహించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా డి రమేష్ ఎన్నిక

### ఎమ్మెల్యే బాలకృష్ణ ఎంపీ బీకే పార్థసారథితో సహా 23 మంది మద్దతు తో విజయం



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని ఆరో వార్డ్ కౌన్సిలర్ డి రమేష్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నుకున్నారు. సోమవారం హిందూపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఎంపీ బీకే పార్థసారథి తో సహా 23 మద్దతుతో మున్సిపల్ చైర్మన్ గా డి రమేష్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికను చేతులెత్తే పద్ధతిలో అధికారులు ఎన్నిక నిర్వహిం చారు. 23 మంది మద్దతుతో డి ఈ రమేష్ ఎన్నికయ్యారు. 38 మంది కౌన్సిలర్లు ఉన్న హిందూపురం మున్సిపల్ లో గత ఎన్నికలలో వైఎస్ఆర్సిపి విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ పదవిని చేపట్టడం జరిగింది. అనంతరం కొన్ని పరిణామాలతో చైర్మన్ తన పదవికి రాజీనామా చేయడంతో సోమవారం చైర్మన్ ఎన్నిక నిర్వహించడం తో డి ఈ రమేష్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి లు చైర్మన్ డి రమేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ మాట్లాడుతూ చైర్మన్ గా తనను ఎంపిక చేసిన హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కి ,ఎంపీ పార్థసారథి కి, కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆశీస్సులతో, ఎంపీ పార్థసారథి సహకారంతో హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.





## ఉక్రెయిన్ భీకర దాడులు.. రష్యాలో విమానాల నిలిపివేత



రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మరోసారి ఉధృతమైంది. తాజా దాడుల నేపథ్యంతో కీవ్ సైన్యం రష్యా భూభాగాల్లో విరుచుకుపడుతోంది. అక్కడి ఇంధన స్థావరాల నాశనమే లక్ష్యంగా ముందుకు పోతోంది. దీంతో అప్రమత్తమైనట్లు మాస్కో వర్గాలు ప్రకటించుకున్నాయి. అస్ట్రాఖాన్ రీజియన్‌లోని ఇంధన స్థావరం ఉక్రెయిన్ డ్రోన్ దాడుల్ని జరిపిందని అక్కడి గవర్నర్ ఇగోర్ బాబుష్కిన్ టెలిగ్రామ్ ద్వారా ప్రకటించారు. ఈ ఆ దాడిలో ఎటు వంటి ప్రాణ నష్టం వాటిల్లలేదని తెలిపారాయన. అదే రీజియన్‌లోని గ్లాస్ ప్లాంట్‌పైనా, మరో ఎనర్జీ సెంటర్‌పై దాడి జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ దాడులను కీవ్ వర్గాలు ధృవీకరించాయి. ఉక్రెయిన్ డ్రోన్ దాడుల నేపథ్యంలో.. అస్ట్రాఖాన్‌తో పాటు పలు రీజియన్లకు విమానాల సర్వీసులను రద్దు చేసినట్లు ఆ దేశ పౌరవిమానాయాన విభాగం రోసావయాట్సియా ప్రకటించింది. 2022 ఫిబ్రవరిలో ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి.. రష్యాలోని ఎనర్జీ, రవాణా, సైన్య సంబంధిత ఉత్పత్తుల కేంద్రాలపై ఉక్రెయిన్ దాడులు చేస్తూనే ఉంది.

## ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మార్మోగుతుంది




దిల్లీ: భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ గమనించానని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న బాబు మీడియాతో మాట్లాడారు. అప్పుడు ఐటిపై ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందని తెలియచేశారు. 2047 కల్లా భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. ఏఐ సాంకేతికలో భారత్ ప్రముఖ పాత్ర వహించనుందని, ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మార్మోగుతోందని చంద్రబాబు వెల్లడించారు. వికసిత్ భారత్ లక్షాలను అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయని, ఎంఎస్ఎంఈ పాలసీ గేమ్ ఛేంజర్ గా మారబోతోందని సూచించారు. ఇప్పుడు పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్ విధానమే ఉందని, భారత్ లో పెట్టుబడు పెట్టేందుకు చాలామంది ముందుకొస్తున్నారని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. పలు రంగాల్లో భారీగా పెట్టుబడులు రాబోతున్నాయని, నూతన ఆవిష్కరణలతో మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు. వృద్ధిరేటు పెంచేలా ఈ బడ్జెట్ ఉందని, ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య వేత్తల్లో భారతీయులే ప్రముఖంగా ఉంటున్నారని, సంపద సృష్టించాలని, అది పేదలకు పంచాలని చంద్రబాబు పేర్కొన్నారు.

## కాంగోలో భీకర యుద్ధం.. 700 మంది మృతి



గోమా : కాంగో సైన్యం, రువాండా మద్దతున్న ఎం23 తీవ్రవాదుల మధ్య భీకర యుద్ధం సాగుతోందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. ఈ పోరాటంలో కనీసం 700 మంది చనిపోగా మూడు వేల మంది వరకు గాయాలపాలయ్యారని పేర్కొంది. ఇప్పటికే గోమా నగరాన్ని, ఒక అంతర్జాతీయ విమానాశ్రయాన్ని స్వాధీనం చేసుకున్న తీవ్రవాదులు దక్షిణాన ఉన్న కివు ప్రావిన్స్‌లోకి శరవేగంగా చొచ్చుకు వస్తున్నారని వెల్లడించింది. ఈ క్రమంలో జరుగుతున్న పోరులో భారీగా ప్రాణనష్టం సంభవించిందని వివరించింది. తీవ్రవాదులు మరో విమానాశ్రయాన్ని కూడా స్వాధీనం చేసుకునే ప్రమాదముందని హెచ్చరించింది. దక్షిణ కివు ప్రావిన్స్‌లోని కొన్ని గ్రామాలను ఆర్మీ తిరిగి స్వాధీనం చేసుకున్నారని ఐరాస పేర్కొంది. గోమా తీవ్రవాదుల వశం కావడంతో విదేశీ సాయుధ ముఠాలు లొంగుబాట పట్టడం, పెద్ద సంఖ్యలో సైనికులు చనిపోవడంతో కాంగో ఆర్మీ బలహీనపడిందని వివరించింది. కాంగోలోని సాయుధ గ్రూపుల్లో ఎం23యే అతిపెద్దది.

## అమెరికాలో మరో విమానానికి తృటిలో తప్పిన పెను ప్రమాదం



హ్యూస్టన్ (అమెరికా) : అమెరికాలో మరో విమానానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. భారత స్థానిక కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారుజామున అమెరికాలో హ్యూస్టన్ నుంచి న్యూయార్క్ వెళ్లే యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం జార్జిబుష్ అంతర్జాతీయ విమానాశ్రయంలో టేకాఫ్ అవుతుండగా, దాని రెక్కలలో ఒకదాని నుంచి మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన విమానాశ్రయ సిబ్బంది విమానంలో నుంచి ప్రయాణీకులను దింపేశారు. ఈ క్రమంలో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని హ్యూస్టన్ ఫైర్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అమెరికాలో వరుస విమాన ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి. గడిచిన మూడు రోజుల్లోనే రెండు విమాన ప్రమాదాల సంభవించగా.. తాజాగా మరో విమానానికి ప్రమాదం తప్పింది.

## తెలంగాణ ఈఏపీ సెట్ షెడ్యూల్ రిలీజ్




హైదరాబాద్ : తెలంగాణ ఈఏపీ సెట్ షెడ్యూల్ ను ఉన్నత విద్యామండలి సోమవారం వెల్లడించింది. రాష్ట్ర ఇంజినీరింగ్. అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షల (ఈఏపీ సెట్) షెడ్యూల్ ను విడుదల చేసింది. ఏప్రిల్ 29 నుంచి మే 5 వరకు ఈఏపీ సెట్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈఏపీ సెట్ పరీక్షలు జేఎన్‌టీయూ నిర్వహించనుంది.

# చిటికెలో సమస్త సమాచారాన్నిఅందిస్తున్న కృత్రిమమేధ యాప్‌లు

### అంతా.. ఏఐమయం

### అక్షరాలు, అంకెల విశ్లేషణ మొదలు సొంతంగా నేర్చుకొని చెప్పగల సామర్థ్యం సొంతం




'బూన్ గైడ్ ఉండగా.. పరీక్షల భయం దండగ'.. ఈ మాట ఎప్పుడైనా విన్నారా? దేశంలో పర్సనల్ కంప్యూటర్లు (పీసీ) సామాన్యులకు అందుబాటులోకి రాని 1980లలో కాలేజీ కుర్రాళ్లు తమను పరీక్షల గండం గట్టెక్కించే గైడ్ గురించి గొప్పగా చెప్పుకొనే మాట అన్నమాట. అయితే కాలంతోపాటు కంప్యూటర్ల పనితీరు, సామర్థ్యాలు అనూహ్యంగా పెరగడంతో ఇప్పుడు విద్యార్థులు మొదలు ఉద్యోగుల దాకా ఏ రంగానికి చెందిన వారికి కావాల్సిన సమాచారమైనా చిటికెలో అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్(ఏఐ) సాంకేతికత యావత్ ప్రపంచాన్ని అబ్బురపరుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ అప్లికేషన్లు, వాటి ఉపయోగాలపై కథనం.

హైదరాబాద్-కృత్రిమ మేధ (ఏఐ) రంగం కేవలం ఐదంటే ఐదేళ్లలో ప్రపంచ గమనాన్ని మార్చేసింది. అదెలాగో తెలియాలంటే జనరేటివ్ ఏఐ ఎదుగుదలను చూడాలి. ఓపెన్ ఏఐ అనే సంస్థ 2019లో తొలిసారి 'జీపీటీ%-%2'ను అందుబాటులోకి తెచ్చింది. ఎలాంటి ప్రశ్నలడిగినా తడుముకోకుండా అక్షరాల్లో బదులివ్వడం దీని ప్రత్యేకత. అయితే ఓపెన్‌సోర్స్ కోడ్ అందరికీ అందుబాటులో ఉండటంతో ఏఐ వేగంగా అభివృద్ధి చెందింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఏఐ అప్లికేషన్ల శకం మొదలైంది.

### అందరికీ చిరపరిచితం సిరి, అలెక్సా..

మనలో చాలామందికి చిరపరిచితమైన చాట్‌జీపీటీ వర్చువల్ అసిస్టెంట్ అప్లికేషన్. సిరి, అలెక్సా, 'ఓకే గూగుల్' లాంటివన్నీ ఈ కోవకు చెందిన జనరేటివ్ ఏఐ అప్లికేషన్లే. మీరేదైన ప్రశ్న అడిగితే.. ఇంటర్నెట్ మొత్తాన్ని వెతికి సమాధానాలు చెబుతాయి. స్క్రీన్లపై అయితే పదాల రూపంలో.. మొబైల్‌ఫోన్లు ఇతర గాడ్జెట్ల ద్వారానైతే మాటల్లో బదులిస్తాయి. ఇవి కాకుండా ఫొటోలు, వీడియోలను గుర్తుపట్టేందుకు, వాటిని వర్గీకరించేందుకు గూగుల్ ఫొటోస్, డీప్‌ఆర్ట్ వంటివి అందుబాటులో ఉన్నాయి. మీకు ఇంగ్లిష్ అంత బాగా రాకపోయినా...తప్పుల తడకలా ఉండే వాక్యాలను కూడా సరి చేయాలంటే 'గ్రామర్‌లీ', 'క్విల్‌బోట్' వంటి ఏఐ అప్లికేషన్లు వాడుకోవచ్చు. అంకెల్లోని సమాచారాన్ని (ఎక్సెల్ షీట్లు) చదివేసి విశ్లేషించేందుకు 'జూలియస్.ఏఐ' ఉపయోగపడుతుంది. ఆఫీసుల్లో ఉద్యోగులకు నిత్యం ప్రాణ సంకటంగా మారే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లకు 'కాన్వా'తోపాటు బోలెడన్ని అప్లికేషన్లు అందుబాటులో ఉన్నాయి.

### అంచనాలకూ ఏఐ యాప్స్..

ఇప్పటివరకు మనం చూసిన అప్లికేషన్లన్నీ నెట్‌లో ఉన్న సమాచారం ఆధారంగా పనిచేస్తాయి. కానీ ప్రిడిక్టివ్ అనలటిక్స్ రకం ఏఐ అప్లికేషన్లు ఉన్న సమాచారం ఆధారంగా అంచనాలు కట్టేందుకు వాడతారు. ప్రముఖ ఐటీ కంపెనీ 'ఐబీఎం' వాట్సన్ పేరుతో సిద్ధం చేసిన జనరేటివ్ ఏఐ అప్లికేషనే అందుకు ఉదాహరణ. ఆరోగ్య రంగంలో కొత్త సంచలనం ఇది. ఇమేజ్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఇది ఎక్స్-రేలను చదివేస్తుంది. వైద్య నివేదికలు, వైద్య పరిశోధనలకు సంబంధించిన సమాచారాన్ని (సైంటిఫిక్ జర్నళ్ల ద్వారా) ఔపోసన పట్టేస్తుంది. ఈ సమాచారం ఆధారంగా వైద్యుల కంటే ముందే కేన్సర్ వంటి ప్రాణాంతక జబ్బులను కూడా కచ్చితంగా గుర్తించేలా దీన్ని సిద్ధం చేశారు. 'అడా', 'బాబిలోన్ హెల్త్' వంటివి కూడా మన ఆరోగ్య సమాచారాన్ని విశ్లేషించి సలహా సూచనలు ఇవ్వగలిగే ఏఐ అప్లికేషన్లు.

### సొంతంగా సృష్టిస్తాయి కూడా...

మనిషిని, యంత్రాన్ని వేరు చేసేదేమిటని ఎవరిని అడిగినా చెప్పే సమాధానం యంత్రం సొంతంగా ఏదీ సృష్టించలేదని చెబుతారు. అది నిజం కూడా. కానీ జనరేటివ్ ఏఐ అప్లికేషన్లతో ఈ పరిస్థితి కూడా మారిపోయింది. 'డాల్-ఈ', 'మిడీజర్నీ' వంటి అప్లికేషన్లు సొంతంగా బొమ్మలు గీయగలవు. సంగీతాన్ని సృష్టించగలవు. కర్ణాటక సంగీతాన్ని నేర్చుకొని తమదైన రాగాలు తయారు చేయగలవు కూడా..! అంతెందుకు.. ఒక సినిమా స్టోరీ రాయాలనుకోండి.. కథ తాలూకా ప్రధాన ఇతివృత్తాన్ని చెబితే చాలు.. ఏఐ అప్లికేషనే స్క్రీన్ ప్లేతో కలిపి కథ మొత్తాన్ని రాసిచ్చేస్తుంది!


### డబ్బు లెక్కలకూ యాప్‌లు..

స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులంటే ఒకటికి పదిసార్లు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంటుంది. అలాగే ఫలానా కంపెనీ షేర్ కొన్నేళ్లుగా ఎలాంటి లాభాలు తెచ్చిపెడుతోందో? లేదా ఇబ్బందులు ఎదుర్కొంటోందో తెలియాలి. అయితే 'మింట్', 'రాబిన్‌హుడ్' వంటి అప్లికేషన్లు ఈ పనులన్నీ చిటికెలో చక్కబెట్టేస్తాయి. లార్జ్ లాంగ్వేజ్ మాడ్యూల్స్ (ఎల్‌ఎల్‌ఎం) ఆధారంగా కంపెనీల ఆర్థిక పరిస్థితులన్నింటినీ మదించి పెట్టుబడుల సలహాలిస్తాయి.

### డీప్‌సీక్ రాకతో విప్లవం..

తాజాగా 'డీప్‌సీక్' సృష్టించిన ప్రభంజనం అంతాఇంత కాదు. లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్‌ఎల్‌ఎం) ఏఐ అభివృద్ధికి భారీ స్థాయిలో నిధులు ఖర్చవుతాయన్న ఊహలను పటాపంచలుచేస్తూ చైనా సంస్థ డీప్‌సీక్ అభివృద్ధి చేసిన ఓపెన్ సోర్స్ ఆధారిత ఎల్‌ఎల్‌ఎం మోడల్ 'ఆర్1'ను చూసి ఎన్విడియా వంటి దిగ్గజ సంస్థలే నోరెళ్లబెట్టాయి. ఇప్పుడున్న ఏఐ మోడల్స్‌కన్నా ఎంతో మెరుగైన తార్కిక విశ్లేషణ సామర్థ్యం డీప్‌సీక్ ఆర్1కు ఉండటమే దాన్ని మరో మెట్టుపై నిలబెడుతోంది. దీని రాకతో ఏఐ రంగంలో విప్లవాత్మక మార్పులు ఖాయం.

# యాసంగిలో అరిగోస




యాసంగి సీజన్ రైతులకు అరిగోసను చూపిస్తున్నది. వ్యవసాయం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. ఒకటేమిటీ అనేక కష్టాలు రైతన్నలకు సవాల్‌గా నిలుస్తున్నాయి. ఎప్పటిలాగే ప్రయివేటు వడ్డీల బారీన పడుతున్నారు. అప్పుల తిప్పలు తప్పడం లేదు. రైతు సంక్షేమ పథకాల అమలు ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కిలా ఉంది. ఒక్కో రైతుకు రూ.12 వేలకు లోబడి రుణమాఫీ చేయడానికి రూ.49,500 కోట్లు అవసరం. కేంద్ర సర్కారు సహాయ నిరాకరణతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైంది. అలాగే సాగునీటి సమస్యలూ వేధిస్తున్నాయి. లక్షల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత కూడా సాగునీటి ఇబ్బందులు ఇంకా తలెత్తడం, కొనసాగుతుండటం ఆందోళనకరం. భూగర్భజలాలు పడిపోవడం, మోటార్లు కాలిపోవడం సర్వసాధారణమైంది. బోర్లు ఎండిపోయి, మోటార్లు కాలిపోయి పంటలు నీటి ఎద్దడికి గురవుతున్నాయి. సకాలంలో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతు కాక, లోవోల్టేజీ సమస్యలతో రైతులు కష్టాలకడలిలో ఉండిపోతున్నారు. యాసంగి నేపథ్యంలో కొన్ని జిల్లాల్లో ముందస్తుగా సాగుచేయడంతో ప్రత్యేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సకాలంలో తెరవరు. ఒకవేళ తెరిచినా పనితీరు అంతంతే. కనీస మద్దతు ధరల కంటే తక్కువకు ప్రయివేటు మిల్లర్లకు అమ్మి నష్టపోవాల్సి వస్తున్నది. ఆరుగాలం పడ్డ శ్రమను కోల్పోతారు. దోపిడీకి గురయ్యే పరిస్థితి. కేంద్రాలను కొద్దిరోజులు ఉంచి ఆ తర్వాత మూసేస్తారు. ఆలస్యంగా వచ్చిన పంటలను చచ్చినట్టు బయట అమ్ముకోవాల్సిందే. మరోదారిలేదు. దీంతో కనీస మద్దతు ధరకు ఇరవై శాతం మేర తక్కువకు విక్రయించాల్సి వస్తున్నది.ప్రభుత్వ ప్రణాళిక సరిగ్గా లేకపోవడంతో నష్టం రైతుల నెత్తిమీద పడుతున్నది. వేరుశెనగ రైతులకు కొనుగోలు కేంద్రాలు లేక, మద్దతు ధర అందక అవస్థలు తప్పడం లేదు. సహకరించడంలో సర్కారీ మార్క్‌ఫెడ్ విఫలమవుతున్నది. సాధారణంగా అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు యాసంగి సీజన్ ఉంటుంది. మొత్తం పంటల్లో డెబ్బయి ఎనిమిది శాతం మాత్రమే ఖాస్తులోకి వచ్చింది. వరిసాగు తగ్గింది. ఇతర ఆహార ధాన్యాల సాగు 79 శాతానికి పడిపోయింది. వ్యవసాయానికి గానీ, రైతులకుగానీ సాయం సమయానుకూలంగా చేరడం లేదు. రైతు భరోసా దగ్గర నుంచి రుణమాఫీ వరకు అమల్లో విపరీతమైన జాప్యం చోటుచేసు కుంటున్నది. రుణమాఫీ అరవైశాతం మంది రైతులకే వర్తిస్తుండగా, మిగిలిన వారికి ఉత్తచెయ్యే. అలాగే కొంత మంది రైతులకు రెన్యూవల్ చేయకపోవడంతో కొత్తగా సహకార అప్పులు సైతం పుట్టడం లేదు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సైతం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలి వ్వడంలో తాత్సారం చేస్తున్నది. 2023 నుంచి ఇప్పటివరకు నాలుగు వందల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్టు మీడియాలో వార్తలొచ్చాయి. సగటున రోజుకో రైతు తనువు చాలిస్తుండటం ఆందోళనతోపాటు ఆవేదన కలిగించేదే. వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రైతన్నలవి ఆత్మహత్యలు కాదనీ, సర్కారీ హత్యలేనని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. మెదక్, ఆదిలాబాద్, హన్మకొండ, మహబూబాబాద్, వరం గల్, జనగామ, నల్లగొండ, సిద్ధిపేట, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాల్లో రైతులు విగతజీవులవు తుండటం దురదృష్టకరం. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ 'రైతుడిక్లరేషన్'లో రుణమాఫీ, రైతుభరోసా, కౌలురైతులతోపాటు భూమిలేని నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తానంది. కాగా ఈ హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు వెనుకపడిందనే చెప్పొచ్చు. ఈ పరిస్థితుల్లోనే ప్రతిపక్షాలు అన్నివైపులనుండి ఆరోపణలు, విమర్శలు మూటకట్టుకుంటున్నది.ప్రాజెక్టుల నిర్వహణ లోనూ నిర్లక్ష్యం కనిపిస్తున్నదని సాగునీటిరంగ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు యాసంగినీ ప్రభావితం చేస్తున్నాయి. నియంత్రణలో వ్యవసాయ శాఖ వైఫల్యం కండ్లకు కడుతున్నది. మార్కెట్‌లో సరైన ధరల్లేక రైతులు నల్లగొండ, యాదాద్రి-భువనగిరి, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్ రైతులు రోడ్లమీదకొచ్చి ఆందోళనలు, ధర్నాలకు దిగారు. ఎప్పటిలాగే కేంద్రంలోని మోడీ సర్కారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది ఏండ్ల తరబడి చోద్యం చూస్తున్నది. 'నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు' అనేలా ప్రవర్తిస్తున్నది. ఫసల్‌బీమా యోజనలో పసలేకుండా పోయింది. ఈ పథకం అక్కరకురాని చుట్టమైంది. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డును మంజూరుచేసినా, పసుపు పంటకు కనీస మద్దతు ధరను కేంద్రం ప్రకటించక పోవడం గమనార్హం.


# మహావిషాద కారకులెవ్వరు!



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో సామాన్యభక్తులు అంతమంది మరణించడం, క్షతగాత్రులవడం మహా విషాదాన్ని నింపింది. కుంభమేళాలు, జాతరలు, పుణ్యస్నానాలు కొత్తగా జరుగుతున్నవేమీకాదు. కానీ వీటిపైనున్న విశ్వాసాలు మరింత పెంచి మూఢత్వంలోకి తీసుకువెళు న్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఎవరి నమ్మకాలు వారికుంటాయి. అయితే ప్రభుత్వమే ఆ నమ్మకాలను ప్రచారం చేసి ప్రజల్ని పెద్దఎత్తున సమీకరించడం, అలాంటి సమూహ సమ్మర్థంలో తొక్కిసలాటలు చోటుచేసుకుని సామాన్యులు బలి కావటం అత్యంత విషాదకరం. దాదాపు 40కోట్ల మంది ప్రజలు కుంభమేళాకు వస్తారని అంచనావేసిన ప్రభుత్వం దానికి సరిపడ ఏర్పాట్లు, సౌకర్యాలు, జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్లనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇలాంటి మతసమీకరణ క్రతువును తమ రాజకీయ స్వార్థానికి వినియోగించుకోవాలని చూస్తున్నవారూ ఈ నష్టానికి బాధ్యులు. ఒకవైపు అమెరికా ఆర్టిఫిషియల్ ఇంటిజెన్స్ కనుగొని శాస్త్ర సాంకేతికతతో ముందుకుపోతుంటే, మరోవైపు చైనా 'డీప్‌సీక్' తయారు చేసి తన విజ్ఞానానికి పదునుపెడుతున్నది. మనం మాత్రం కాలుష్యపు నీటిలో మునగడం కోసంప్రాణాలనూ పణంగా పెట్టడానికి ముందుకురుకుతున్నాం. పతనం అంచున నిలబడ్డాం. మునగడానికి మనకో మతవిశ్వాసం ఉంది. ముంచడానికొక రాజకీయమూ ఉంది. మునిగి చావడానికి జనాలూ ఉన్నారు. దేవుడు అంటే అందరినీ సమంగా చూస్తాడని కదా అనుకునేది! కానీ వ్యవహారం అలా జరగదు. భక్తుల్లోను వి.ఐ.పి భక్తులూ, వి.వి.ఐ.పి భక్తులూ ఉన్నారు. ఏర్పాట్లలోనూ తేడాలు. సన్యాసులకు, దిగంబర సాధువులకు, సెలబ్రెటీలకు ప్రత్యేక సదుపాయాలు, రక్షణలు. కానీ సాధారణ భక్తుల గోడును వినేవాడెవడు! చివరికి ఆ దేవుడూ వినడు! అందుకే అప్పుడెప్పుడో రచయిత చలం ఇలా అంటాడు. "మీ దేవుడు మీ డబ్బుకి దాసుడు. మీ నంగి పూజలకి, స్వార్థ ప్రార్థనలకీ వశ్యుడు. దొంగభక్త పరాధీనుడు" అని. పాపాలను పోగొట్టే దేవుడు ప్రాణాలను కాపాడలేడా! ఈ సందర్భంగా థేరీగాథల సంకలనంలోని రెండున్నర వేలయేండ్ల క్రితపు బౌద్ధ భిక్షుని పాకృతగాథ గుర్తుకువస్తుంది. ఒకదాసి కూతురు నదిలో నీటి కోసం వెళ్లగా అక్కడ ఓ బ్రాహ్మణుడు నదిలో మునగడం చూసి- మేము యజ మానురాలి తిట్లకు, శిక్షలకు భయపడి నదిలోకి రాక తప్పలేదు. కాళ్లూ చేతులు వణికే చలిలో నీవు దేవునికి భయపడి నీటిలో మునుగుతున్నావెందుకు అని ప్రశ్నిస్తుంది. అప్పుడా బ్రాహ్మణుడు నదీస్నానం వల్ల సర్వపాపాలూ హరిస్తాయి. దుష్కర్మల నుండి విముక్తి లభిస్తుంది అంటాడు. దానికి ఆ దాసీ కూతురు అయితే కప్పలు, మొసళ్లు, నీటిపాములు, జలచరాలన్నీ స్వర్గార్హత పొందిన పుణ్యజీవులా? దొంగలు, దుర్మార్గులు, హంతకులు, ఈ నీరు నెత్తిన చల్లుకుంటే వారి పాపాలు తొలిగి పుణ్యాత్ములవుతారా? నీటికి పాపాలను తొలగించే శక్తుంటే, పుణ్యాలనూ కూడా తొలగిస్తుంది. అన గానే నేను తప్పుచేశాను. నన్ను మీరు ఉత్తమ మార్గంలోకి మళ్లించారని బ్రాహ్మణుడు చెబుతాడు.అంత తార్కికంగా ఆలోచించే ప్రజల వారసులు నేడు పర్వదినాల పేరిట నదుల్లో మునగడానికి వెళ్లి మరణిస్తున్నారు. 1954లో జరిగిన మహాకుంభమేళా తొక్కిసలాటలోనూ వేయిమంది జనులు చనిపోయినప్పుడు అంబేద్కర్ అన్నమాటలు నేటికీ వర్తిస్తాయి. "ప్రపంచంలో ఏ దేశంలో కూడా మతం పట్ల ఇంత అంధభక్తి, వెర్రితనం ఉండదు. పాలకులు ఏం చేస్తున్నారు? పేరు అధికారం కోసం జనాల మూఢ నమ్మకాలని వాడుకుంటున్నారు. మతం కోసం ప్రజలు చనిపోతున్నారు. ఎందుకు? వారు గంగలో స్నానం చేస్తే తమ పాపాలు తొలగిపోతాయని నమ్మేలా చేయబడుతున్నారు.దీనికంటే అజ్ఞానం ఏముంటది?" అని వేలెత్తి చూపాడు. అయినా మనం మారలేదు. 'భక్తి రసం తెప్పలుగా మారుతోంది. డ్రయినేజీ స్కీము లేక డేంజరుగా మారుతోంది' కూడా. అంతేకాదు, నేడు భక్తిని, విశ్వాసాన్ని, మతాన్ని రాజకీయాల్లోకి తెచ్చి, మొత్తం భారతదేశ ఆధునిక స్వభావాన్నే మార్చే ప్రయత్నం జరుగుతోంది. ఈ కుంభమేళాలోనే ఫిబ్రవరి2 వసంత పంచమి ఎంతో ప్రాశస్త్యం కలదని, కావున ఆరోజున భారతదేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చడానికి అవసరమయిన నూతన మనువాద రాజ్యంగాన్ని ఆవిష్కరించబోతున్నామని, సనాతన ధర్మ పండితులు దీన్ని తయారు చేశారని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ గ్రంథాన్ని అందిస్తామని హిందూ రాష్ట్ర సంవిధాన నిర్మాణ కమిటీ వెల్లడించింది. అంటే లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యాంగాన్నే మార్చే ఆలోచనలు కుంభమేళాలో సామాన్యభక్తుల మృత్యుఘోషతో పాటు దృశ్యమవుతున్నాయి. ఇదీ వీరి భక్తిలోని ఆధిపత్య అధికార అనురక్తి. శాస్త్రీయ ఆలోచనలకు, దేశ ప్రగతికి ఆటంకాలుగా పరిణమిస్తున్న ఈ విషయాల పట్ల ప్రజలు చైతన్య యుతంగా ఆలోచించాలి. జరుగుతున్న విషాదాలకు, రాబోయే ప్రమాదాలకు కారకులను గమనించాలి.

శుభోదయం
WWW.SUBHODAYAMDAILY.COM
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!


## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు : ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం





న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 5న ఎగ్జిట్ పోల్స్, ఇతర సర్వేలపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఈ మేరకు ఈసీ నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 5న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ ప్రచురణపై నిషేధం విధించినట్లు ఇసి నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. పోలింగ్ జరిగే రోజు ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి వార్తలనుగానీ, ఒపీనియన్ పోల్ వివరాలను గానీ, ఇతర పోల్ సర్వేల వివరాలను గానీ ప్రచురించడానికి, ప్రదర్శించడానికి వీల్లేదని ఇసి తన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఖకాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని మిల్కిపూర్ అసెంబ్లీ స్థానానికి, తమిళనాడులోని ఈరోడ్ అసెంబ్లీ స్థానానికి ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుంది.

## మణిపూర్ హింసాకాండలో బీరేన్ సింగ్ పాత్ర .. ఫోరెన్సిక్ నివేదిక కోరిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : మణిపూర్‌లో జాతిహింసను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ప్రమేయం ఉందంటూ విడుదలైన ఆడియోటేపులపై సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ నివేదికను సమర్పించాలని సుప్రీంకోర్టు సోమవారం అధికారులను ఆదేశించింది. నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. మణిపూర్ హింసాకాండలో బీరేన్‌సింగ్ పాత్ర ఉందంటూ కొన్ని ఆడియో టేపులు లీకైన సంగతి తెలిసిందే. కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఆడియో టేపులపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని పిటిషన్‌లో కోరింది. పిటిషనర్ తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఆడియో టేపుల్లో వినిపించే వాయిస్ బీరేన్‌సింగ్‌దేనని దేశంలోని స్వతంత్ర ఫోరెన్సిక్ ల్యాబ్ 'ట్రూత్ ల్యాబ్స్' ధృవీకరించిందని అన్నారు. అందులోని వాయిస్.. బీరేన్ సింగ్ గొంతుతో 93 శాతం మ్యాచ్ అయినట్లు తేల్చిందన్నారు. అత్యంత గోప్యంగా జరిగిన ఓ సమావేశంలో బీరేన్ సింగ్ జాతి హింసను ప్రేరేపించడం, ప్రోత్సహించడం రికార్డు చేయబడిందని పేర్కొన్నారు.

## ఎన్నికల కమిషనర్ బిజెపికి లొంగిపోయారు



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 5వ తేదీన జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల నియమావళిని బిజెపి ఉల్లంఘించినా ఎన్నికల సంఘం పట్టించుకోలేదని ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. చీఫ్ ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్ పదవీ విరమణ తర్వాత అపాయింట్‌మెంట్ కోసం బిజెపికి లొంగిపోయారని కేజ్రీవాల్ ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'భారతీయ జనతాపార్టీ ముందు ఎన్నికల సంఘం లొంగిపోయిన తీరు చూస్తుంటే.. ఎన్నికల సంఘం ఉనికిలో లేనట్లే కనిపిస్తోంది. ముఖ్యంగా రాజీవ్ కుమార్‌జీ తీరు చూస్తే ప్రజలకు ఎన్నో ఆలోచనలు రేకెత్తుతున్నాయి. అసలు ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎవరు? ఆయన ఈ నెలలోనే రిటైర్‌మెంట్ అవుతున్నారా? ఆయన రిటైర్మెంట్ అయిన తర్వాత బిజెపి ఏ పోస్టు ఆఫర్ చేస్తుంది? బహుశా ఎన్నికలు బిజెపికి అనుకూలంగా నిర్వహిస్తుందున్నందుకు ఆపార్టీ ఆయనకు గవర్నర్ పదవి ఆఫర్ చేయొచ్చు? లేక రాష్ట్రపతి పదవైనా ఏదైనా కావొచ్చు. రాజీవ్ జీకి బిజెపి రిటైర్మెంట్ తర్వాత కూడా పోస్టు ఇస్తుంది' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ జీకి చేతులు జోడించి వేడుకుంటున్నాను. మీరు ఆ పదవిలో ఉన్నందుకు మీ కర్తవ్యాన్ని మీరు నిర్వర్తించండి. పదవిపై కోరికను వదులుకోండి. మీరు కెరీర్‌లో చివరిలో ఉన్నారు. దేశాన్ని, దేశ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయవద్దు అని కేజ్రీవాల్ వేడుకున్నారు.

## ప్రతిపక్షాలు నిరసనలతో హెూరెత్తుతున్న పార్లమెంట్




న్యూఢిల్లీ :పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కుంభమేళా ఘటనపై సమాధానమివ్వాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లాయి. మృతుల జాబితాను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మృతుల సంఖ్యను వెల్లడించేందుకు యోగి ప్రభుత్వం నిరాకరించిందని, వాస్తవ సంఖ్యను దాచిపెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ అజెండాపై బిజెనెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. నిబంధనలు 267 కింద ఇచ్చిన మొత్తం 9 నోటీసులను రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. 2022 డిసెంబర్ 8, డిసెంబర్ 19న రూల్ నెంబర్ 267 కింద ఇచ్చిన వివరణను సభ్యులు గుర్తు చేసుకోవాలని రాజ్యసభ చైర్మన్ పేర్కొంటూ .. ఈనోటీసులు ఆ ఆదేశాలకు అనుగుణంగా లేనందున తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. కుంభమేళా నిర్వహణలో లోపాలు, రాజ్యాంగాన్ని అగౌరవపరచడంపై నోటీసులు వచ్చాయని అన్నారు. కుంభమేళా ఘటనపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

# అసమానతలపై గళమెత్తిన గద్దర్




ప్రజావాగ్గేయకారుడు, ప్రజాకవి, కళాకారుడు, ప్రజాయుద్ధనౌక గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపుతెచ్చిన ఆ గొంతు శాశ్వతంగా మూగబోయి పద్దెనిమిది నెలలైంది. గద్దర్ అసలు పేరు గుమ్మడి విఠల్ రావు. మెదక్ జిల్లా తూప్రాన్‌కు చెందిన లచ్చుమ్మ, శేషయ్య దంపతులకు జనవరి 31న 1949లో ఆయన జన్మించారు. దాదాపు అరవై వసంతాలుపైగా ప్రజలతో మమేకమై ఎన్నో ప్రజా ఉద్యమాలకు తన మాట, పాట ద్వారా ఊపిరి నింపిన విప్లవకారుడు. నక్సల్‌బరీ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళితబహుజన ఉద్యమం, సాంస్కృతిక ఉద్యమం ఇలా అన్ని ఉద్యమాలలో తన పాటలతో ప్రజా జీవితాలను ప్రభావితంచేశారు. ప్రభుత్వాలను కదిలించారు. బండెనక బండికట్టి పదహారు బండ్లుకట్టి ఏ బండ్లోపోతావ్ కొడకో నైజాము సర్కరోడా అని రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ విమోచన కోసం గళమెత్తారు. 1980లో చాలా ఇళ్లల్లో భద్రం కొడుకో నా కొడుకో కొమరన్న పాట, మదన సుందరి, భారతదేశం భాగ్యసీమ రా సకల సంపదలుగల్ల దేశమున దరిదరమెట్లుందో నాయన, నీతిగల్ల మన దేశంలోన అవినీతెందుకు పెరిగిపోయర పాట. చుండూరు దళితుల ఊచకోత వ్యతిరేకంగా, జ్ఞానం ఒక్కరి సొత్తుకాదన్న అది సర్వజాతుల సంపదోరన్న, దళిత పులులమ్మా అనే పాట ఉద్యమాన్ని ఉరకలెత్తించింది. నిజామాబాద్, హైదరాబాద్‌లో గద్దర్ విద్యాభ్యాసం చేశారు. 1975లో కొద్దికాలం కెనరా బ్యాంకులో ఉద్యోగం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాడిన 'పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న గానమా.. పోరు తెలంగాణమా' పాట ఎంతటి ప్రభావం చూపిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉద్యమం అప్పటిదాకా ఒక ఎత్తు. ఆ పాట తర్వాత మరొక ఎత్తుగా కొనసాగింది. గద్దర్ ఆట పాట కోట్లాది మందిని కదిలించింది. ఉద్యమాన్ని ఉరకలెత్తించింది. 'అమ్మా తెలంగాణమా..', 'బండెనక బండి కట్టి..', 'భద్రం కొడుకో..', 'మదనాసుందరి', 'అడవితల్లికి వందనం' ఇలాంటి వందలాది పాటలతో ప్రభావం చూపారు గద్దర్. జనం గోస తన పాటల ద్వారా వినిపించారు. గద్దర్ ఒక సంచలనం, గద్దర్ పిలుపు ఒక ప్రభంజనం, గద్దర్ పాట విని రోమాలు నిక్కబొడుచుకోనివారు ఉండరు. కొన్ని వేలమంది ఉద్యమం బాటపట్టారు. 'నీ పాదం మీద పుట్టుమచ్చనై పాటకు' కు నంది అవార్డుకు ఎంపికయ్యారు గద్దర్. కానీ, నంది అవార్డును స్వీకరించేందుకు తిరస్కరించారు. పీపుల్స్‌వార్, మావోయిస్టు ఉద్యమం, తెలంగాణ ఉద్యమాల్లో తన గొంతు వినిపించారు గద్దర్. తన గళంతో కోట్లాది మంది ప్రజలను ఉత్తేజపరిచారు. దేశంలో దళితుల హత్యలపై గద్దర్ అవిశ్రాంతంగా పోరాటం చేశారు. నకిలీ ఎన్‌కౌంటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు. అమరవీరుల కుటుంబాలకు చేయూత నిచ్చేవారు. పీపుల్స్‌వార్ పార్టీ కేడర్ రిక్రూట్‌మెంట్ తన పాటలద్వారా ప్రభావితం అయింది. చాలా మంది సానుభూతిపరులు, పౌర ప్రజాసంఘాలు, హక్కుల సంఘాలు, మహిళా సంఘాలు, దళిత బహుజన సంఘాలలో సాంస్కృతిక విప్లవం తెచ్చిన వ్యక్తి. ఆయన పాటలతో ఉత్తేజమై ఎందరో నక్సల్ ఉద్యమంలో చేరారు. ఈ క్రమంలోనే 1997 ఏప్రిల్ 6న గద్దర్‌పై హత్యాయత్నం జరిగింది. నాడు మరణం అంచుల దాకా వెళ్లి, ప్రాణాలతో బయటపడ్డారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు. భావజాల వ్యాప్తికోసం ఊరూరా తిరిగి బుర్రకథలతో ప్రచారం చేసేవారు. అలా ఆయన ప్రదర్శనను చూసిన సినిమా దర్శకులు బి. నరసింగరావు.. భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన ప్రదర్శనలు ఇచ్చేవారు. 1971లో బి. నరసింగరావు ప్రోత్సాహంతో గద్దర్ 'ఆపర రిక్షా' పేరుతో తన మొదటి పాట రాశారు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. రాజ్యాంగ సంక్షోభానికి వ్యతిరేకంగా, సామాజిక తెలంగాణ స్వప్నం నెరవేరలేదని, ఎంతో కాలంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ కేవలం కొందరి చేతుల్లో ఉందని వాపోయేవారు. తాను జీవించి ఉన్న చివరి రోజులలో సామాజిక సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణ, అణగారిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే అని గ్రహించి కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సభలలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పట్ల వల్లమాలిన అభిమానం. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో పాల్గొన్నారు. పౌర ప్రజా సంఘాలతో మమేకమై భారత్ బచావో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఉరేగించినా, ఢిల్లీలో దేశానికి పతకాలు సాధించిన రెజ్లర్లపై లైంగిక వేధింపులు జరిగినా, బిల్కిస్ బాను రేప్ కేసులో నిందితులను క్షమాభిక్ష ప్రసాదించినా మాకు సంబంధించిన విషయాలు కావని మౌనం పాటిస్తున్న పార్టీలు చివరికి గద్దర్‌ను భౌతికంగా నిర్మూలించేందుకు దాడులు జరిపిన పార్టీలు సైతం గద్దర్‌ని కొనియాడుతున్నారు. అలాగే ఒక విప్లవకారుడి చివరి అంతిమయాత్రలో ప్రభుత్వ లాంఛనాలతో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అరుదైన వ్యక్తి గద్దర్. ప్రాంతాల మధ్య అంతరాలను, వెనుకుబాటుతనాన్ని గట్టిగా వ్యతిరేకించారు. సమాజ పురోభివృద్ధికి ప్రతిబంధకాలు అవిద్య, అజ్ఞానం, మూఢనమ్మకాలు, మతోన్మాదం అశ్లీలత అని భావించి ప్రజలలో తన ఆట పాట ద్వారా ఆలోచింప చేసి భావవిప్లవం తెచ్చిన మహానుభావుడు. 2023 జనవరిలో రాయలసీమ ప్రజాసంఘాల వేదికలో ప్రసంగించారు. నీళ్లు, నిధులు ప్రాంతీయ అసమానతలు తుదముట్టించడానికి లౌకిక ప్రజాతంత్ర ఉద్యమానికి బాసటగా నిలిచారు. రాయలసీమపట్ల ప్రత్యేక అభిమానం. ముప్పై సంవత్సరాల క్రిందట మహాబోధి విద్యాలయం ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు విద్యా ప్రదానం చేశారు. పాఠశాలలో తల్లిదండ్రులు కోల్పోయిన వారికి, సింగిల్ పేరెంట్ పిల్లలకు ఉచిత విద్య అందించారు. గుమ్మడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టారు. తెలుగు నేలపైన ప్రజాకళలు ఉన్నంత వరకు గద్దర్ పాట సజీవంగా ఉంటుంది.

# 'రక్తహీనత ముక్త్‌భారత్' ప్రభుత్వ లక్ష్యం



కేంద్ర ప్రభుత్వం 2018లో రక్తహీనత ముక్త్‌భారత్ అన్న సంకల్పంతో మొత్తం ఆరు లక్షాలతో నివారణ మార్గాలను సూచించింది. ఆ మేరకు ఆహార విధానం, వైద్యచికిత్స, ఐరన్ లోపాన్ని నివారించడం, తీవ్రమైన రక్తహీనత ఉన్న గర్భిణులను గుర్తించి వారికి తగిన చికిత్స అందించడం, దీని కోసం మెడికల్ ఆఫీసర్లకు, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం మొదలైన విధానాలు ఆరు లక్షాల్లో ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే 5(201921) ప్రకారం ఆరు గ్రూపుల వారిలో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని తేలింది. పురుషుల్లో 25.0%, (1519 సంవత్సరాలు), మహిళల్లో 57.0% (1549 సంవత్సరాలు), కౌమార దశలో ఉన్న అబ్బాయిల్లో 31.1% (159 సంవత్సరాలు), కౌమార దశలో ఉన్న బాలికల్లో 59.1%, గర్భిణీలలో 52.2% (15 49 సంవత్సరాలు) పిల్లల్లో 67.1 శాతం (659 నెలలు) వరకు ఉంటుందని తేలింది. కొన్ని రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు రక్తహీనత తీవ్రంగా చూపించాయి. దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణలోని మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటోంది. 15 నుంచి 45 సంవత్సరాల వయసుగల మహిళలు తెలంగాణ రాష్ట్రంలో 57.6 శాతం వరకు ఉండగా, వీరిలో అత్యధిక శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. 59.1% మంది బాలికలు రక్తహీనతతో బాధపడుతున్నారని తేలింది. మహిళల్లో రక్తహీనత అన్నది 15 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న కౌమార బాలికలకు లీటరు రక్తానికి 120 గ్రాముల కంటే తక్కువ హిమోగ్లోబిన్ సాంద్రత, గర్భిణీలో 110 గ్రాముల కంటే తక్కువ హిమోగ్లోబిన్ కంటెంట్ ఉంటే రక్తహీనతగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచిస్తోంది. సాధారణంగా ఐరన్ లోపమే అనీమియాకు దారి తీస్తుందన్న అభిప్రాయం చాలామందిలో ఉంది. కానీ విటమిన్ బి12 లోపం నుంచి వాయు కాలుష్యం వరకు తదితర అంశాలు అనీమియాకు దారి తీస్తున్నాయన్న ఉదంతాలు బయటపడ్డాయి. ఐరన్ లోపమే అనీమియాకు ప్రధాన కారణమన్న సంప్రదాయ విజ్ఞానానికి భారతదేశంలో కాలం చెల్లిపోవచ్చు. ఈ అధ్యయనంలో అనేక సంస్థలకు చెందిన పరిశోధకులు పాల్గొన్నారు. ఈ వారం మొదట్లో ఈ అధ్యయనం వెలువడింది. అనీమియా పరీక్షకోసం ప్రజారోగ్య కార్యక్రమాల కింద ఎక్కువగా సేకరించిన రక్తనమూనాలు నాటకీయంగా అంచనాలను మార్చివేయవచ్చు. యూరోపియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ఈ అధ్యయనం వెలువడింది. ఎర్రరక్తకణాలు లేదా హిమోగ్లోబిన్ తగినంతగా లేకపోతే అనీమియా వస్తుందని వైద్యులు సాధారణంగా చెబుతుంటారు. ఐరన్ విటమిన్ లోపించడం వల్లనే అనీమియాకు దారితీస్తుందన్న సామాన్య పరిజ్ఞానమే ప్రజారోగ్య విధానాల వెనుక నడిపించేశక్తిగా ఉంటుంది. తద్వారా ఐరన్ సప్లిమెంటేషన్ లేదా ఆహార పదార్థాలలో ఐరన్ ధాతువును కలపడం (బయో ఫోర్టిఫికేషన్) వంటివి జరుగుతున్నాయి. అయితే 2019 నుంచి 2021 వరకు ఐదోసారి నిర్వహించిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్) ప్రకారం దశాబ్దాలుగా ప్రభుత్వపాలసీ జోక్యం ఉన్నప్పటికీ అనీమియా మరింత అధ్వానంగా మారుతోందని తేలింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ఆర్థిక సాయంతో నిర్వహించిన తాజా అధ్యయనంలో 8 రాష్ట్రాలకు చెందిన 4500 మంది నుంచి వీనస్ బ్లడ్ హిమోగ్లోబిన్ నమూనాలను సేకరించి అధ్యయనం చేశారు. మొత్తం మీద 34.9% అనీమిక్ అని తేలింది. ఇందులో 9% మాత్రమే ఐరన్ లోపించిన అనీమియాగా బయటపడింది. 22 శాతం అనీమియాకు తెలియని కారణాలు ఉన్నాయని తేలింది. అన్ని గ్రూపుల్లో తెలియని కారణాల వల్ల ఏర్పడిన అనీమియా భారీ నిష్పత్తిని అధ్యయనం చేశారు. రక్తాన్ని ఉత్పత్తి చేయగల బి12 లేదా ఫోలేట్ లేదా హిమోగ్లోబినోపతీస్, కనుగొనలేని రక్తహీనత, అపరిశుభ్రత వాతావరణం (20) లేదా వాయుకాలుష్యం వంటి ఇతర కారణాలు అనీమియాకు దారి తీస్తున్నాయని పరిశోధకులు కనుగొన్నారు. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ 5 లో 60.8% అనీమియా వ్యాప్తితో పోలిస్తే 15 నుంచి 49 ఏళ్ల వయసు మహిళల్లో 41% వరకు అనీమియా వ్యాప్తిలో ఉంటోంది. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ 5 సర్వేలో 62.6% అనీమియా వ్యాప్తితో పోలిస్తే 15 నుంచి 19 ఏళ్ల కౌమార బాలికల్లో 44.3 శాతం అనీమియా వ్యాపించి ఉంటోందని తేలింది. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ సర్వేతో పోల్చినప్పుడు అనీమియా శాతం తక్కువగా కనిపించడానికి కారణం రక్తనమూనాల సేకరణ విధానమే అని పరిశోధకులు వివరించారు. సిరలనుంచి రక్తాన్ని సేకరించడంతో పోలిస్తే ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్‌లో కేశ నాళికల నుంచి రక్తనమూనాలను సేకరిస్తారు. లేదా సూదితోగుచ్చి రక్తాన్ని సేకరిస్తారు. శరీరంలో రక్తం లేకపోవడం వల్ల రక్తహీనత వస్తుంది. ఈ రక్తహీనత సమస్య ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధుల్లో కనిపిస్తుంది. దీని వల్ల శరీరంలోని అవయవాలకు, కణజాలాలకు తగినంత ఆక్సిజన్ చేరకపోవడంతో శరీరంలో అలసట, బలహీనత, ఇతర ఆరోగ్య సమస్యలు కనిపిస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. రక్తహీనత ప్రధాన లక్షణాలు తేలికపాటి వాపు, బలహీనత, కండరాలు, కాళ్లనొప్పి వంటివి కనిపిస్తాయి. నడవడంలో ఇబ్బంది పడుతుంటారు. అధిక నిద్ర, బిపి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. రక్తహీనత చాలా మందిని పీడిస్తుంటుంది. కొందరిలో ఎర్రరక్తకణాలు ఆకృతి కోల్పోయి త్వరగా చనిపోతుంటాయి. దీంతో ఆరోగ్యవంత కణాల సంఖ్య బాగా తగ్గిపోయి, రక్తసరఫరా సమస్యలు తలెత్తుతాయి. 'సికిల్ సెల్ అనీమియా' గా పిలిచే ఈ రుగ్మతకు సంబంధించి పలు నిగూఢ అంశాలను పరిశోధకులు కనుగొన్నారు. అందుకు తాము హిమోగ్లోబిన్ మాలిక్యులర్ డైనమిక్స్ అనుకరణలను వినియోగించినట్టు తెలిపారు. 'ఎర్రరక్తకణాల జన్యుసంకేతాల్లో మార్పుల (ఉత్పరివర్తనాలు) కారణంగా సికిల్ సెల్ అనీమియా తలెత్తుతుంది. రక్తంలో ఆక్సిజన్ గాఢత తగ్గినప్పుడు, ఎర్రరక్తకణాలు ఒత్తిడికి గురైనప్పుడు, ఆక్సిజన్ సరఫరాకు దోహదపడే ప్రొటీన్ దెబ్బతింటుంది. ఫలితంగా ఈ రక్తకణాలు ఆకృతి కోల్పోతాయి.

# బడ్జెట్‌లో ఆరోగ్యవిద్యకు ప్రాధాన్యం!



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ దగ్గరికొస్తోంది. వివిధ రంగాలకు సంబంధించి ఆశలు రెక్కలు తొడుగుతున్నాయి. వీటన్నిటిలో ఆరోగ్యవిద్యకు ప్రత్యేకత కల్పించవలసిన అవసరం ఏర్పడుతోంది. యువత సమగ్ర అభివృద్ధి చెందాలంటే పాఠశాల స్థాయినుంచే విద్యా బోధనలో ఆరోగ్య విద్య బోధించేలా పాఠ్యప్రణాళిక తప్పనిసరి చేయడంతోపాటు తగిన నిధులు కేటాయించక తప్పదు. దీనివల్ల ప్రస్తుతం విద్యార్థులను పట్టిపీడిస్తున్న మానసిక, భౌతిక సమస్యలు పరిష్కారం కావడంతోపాటు ఆశావహమైన 2047 వికసిత్ భారత్ లక్షానికి కూడా దోహదం చేస్తుంది. ఈ నేపథ్యంలో 2025 కేంద్ర బడ్జెట్‌లో తుది మెరుగులు దిద్దుతున్నప్పుడు ఆరోగ్యవిద్యకు అత్యంత ప్రాధాన్యం కల్పించడం చాలా అవసరం. మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో ప్రస్తుతం 4.5% వరకు ఉన్న పెట్టుబడులు 6% వరకు పెంచడం తప్పనిసరి. దీనితోపాటు ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలంటే పాఠశాల స్థాయిలోనే ఆరోగ్యవిద్య బోధించేలా ప్రభుత్వం పాఠ్యప్రణాళికతో పాటు పథకాలను అమలు చేయాలి. ప్రీప్రైమరీ పాఠశాలల్లో 3 నుంచి 4 ఏళ్లలోపు పిల్లల నమోదు 2018 నుంచి 2024 మధ్య కాలంలో 68.1 శాతం నుంచి 75.8 శాతానికి పెరిగినట్టు నివేదికలు వెల్లడించడం సానుకూల పరిణామం. దేశజనాభాలో 40% పైగా పాతికేళ్ల లోపువారే. వీరు ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత ఆర్థిక ప్రగతికి దోహదం చేసినవారవుతారు. విద్యార్థుల్లో ఆరోగ్యపరమైన విజ్ఞానం, అంతకన్నా వారి ఆరోగ్యకరమైన ప్రవర్తన మరీ ముఖ్యం. మనదేశంలోని విద్యార్థుల్లో 30 నుంచి 40 శాతం మంది తీవ్రమైన మానసిక ఆరోగ్య సమస్యల సవాళ్లను ఎదుర్కొంటున్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 13 నుంచి 17 ఏళ్లలోపు విద్యార్థుల్లో 25% తీవ్రమైన మనోవేదన లేదా నిరాశా నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారని 2007నాటి గ్లోబల్ స్కూల్ హెల్త్ సర్వే వెల్లడించింది. దీనివల్ల వీరు తరచుగా తమ దైనందిన విధులను సరిగ్గా నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడుతోంది. విద్యార్థుల భౌతిక, మానసిక ఆరోగ్యాన్ని విస్మరించడం రేపటి దేశ భవిష్యత్తుకు తీవ్ర పరిణామాలుగా దారితీస్తాయి. ఆరోగ్య విద్య విషయంలో భారత్‌కు మిగతా దేశాలకు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. అమెరికాలో హైస్కూల్ విద్యార్థుల ఆరోగ్య ప్రవర్తనపై ప్రతి రెండేళ్లకొకసారి యూత్ రిస్క్ బిహేవియర్ సర్వే (వైఆర్‌బిఎస్) ద్వారా డేటా సేకరిస్తుంటారు. ఈ డేటా ఆయా విద్యార్థుల వాస్తవ పరిస్థితిని సాక్ష్యాధారాలతో తెలియజేయడమేకాక, దానికి తగ్గట్టు మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించగల విధానాలను అమలు చేయడానికి ఉపయోగపడుతుంది. బ్రిటన్, కెనడా, జపాన్ దేశాలు కూడా ఆరోగ్య విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రాథమిక స్థాయినుంచి విద్యార్థులకు ఆరోగ్య విద్య బోధనాంశంగా అమలు చేస్తున్నాయి. కానీ మనదేశంలో ఈ విషయంలో సమగ్ర విధానం లోపిస్తోంది. విద్యార్థుల మానసిక, భౌతిక ఆరోగ్యానికి ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంతో అవసరమైనా స్కూళ్లలో ఇది కనిపించడంలేదు. జాతీయ విద్యావిధానం2020లో కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్‌ను కాస్త స్పృశించారు తప్ప ఆరోగ్యవిద్య ప్రాధాన్యతకు చోటుదక్కలేదు. ఆరోగ్యవంతమైన సమాజం వల్లనే ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుంది. ఆరోగ్యం బాగా లేకుంటే వారి నుంచి ఉత్పాదకత బాగా తగ్గిపోవడమేకాక, అత్యధిక వైద్య ఖర్చులకే సంపాదన హరించుకుపోయి మొత్తం కుటుంబాన్ని ఆర్థిక సంక్షోభంలో పడేస్తుంది. మనదేశంలో సరాసరి జీవన ప్రమాణం 60 ఏళ్లకు మించిలేదు. చాలా ఆసియా దేశాలకన్నా ఇది తక్కువ. అదే జపాన్‌లో 74 ఏళ్లు, చైనాలో 69 ఏళ్లు, జీవనప్రమాణంగా ఉంటోంది. మనదేశంలో ఆరోగ్యవంతమైన జీవనశైలి తొందరగానే ఆవిరై పోతోంది. జపాన్ వంటి దేశాలు ఆరోగ్యవిద్యను పాఠశాలల్లో పాఠ్యప్రణాళికగా తప్పనిసరిచేశారు. ఆరోగ్యం, పరిశుభ్రత, పౌష్టికాహారం, శారీరక వ్యాయామం ఇవన్నీ వారి సంస్కృతిలో భాగంగా ఉంటున్నాయి. ఈ అలవాట్లలో పిల్లలు పెరుగుతుంటారు. ఫలితంగా ఎక్కువ నాణ్యమైన జీవితం, సుదీర్ఘకాల ఆరోగ్యం తో అక్కడి జనాభా వర్ధిల్లుతోంది. భారత దేశంలో యోగ, ఆయుర్వేద వంటి విలువైన సంప్రదాయాలు సాంస్కృతిక పునాదులుగా ఉంటున్నా శ్రద్ధ చూపించడం లేదు. వీటిని పిల్లలకు తప్పనిసరి చేయడం లేదు. ఏదేమైనా పాఠశాలల్లో ఆరోగ్యవిద్య తప్పనిసరి పాఠ్యాంశంగా అమలు చేస్తే కానీ సత్ఫలితాలు సాధ్యం కావు. ఫిజికల్ ఫిట్‌నెస్, మానసిక ఆరోగ్యస్థితి స్థాపకత, పౌష్టికాహారం, సామాజిక అనుబంధం, సాంకేతిక వినియోగం, తదితర అంశాలతో సమగ్ర విద్యాబోధనను అమలు చేయవలసిన అవసరం ఉంది.విద్యాపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొనడానికి ఇది ఎంతో ముఖ్యం. ఈ మేరకు పాఠ్యప్రణాళికలో ఆచరణాత్మక జీవిత నైపుణ్యాలకు అంటే నిర్ణయాలు తీసుకోవడం, వ్యక్తుల మధ్య కమ్యూనికేషన్, స్వీయ న్యాయవాదం, ఈ విధమైన అంశాలతో విద్యార్థులను వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దాలి. ఈమేరకు నిర్మాణాత్మక విధానం అవసరం. మొదట ప్రభుత్వం స్పష్టమైన పనితీరు ప్రమాణాలతో ప్రామాణికమైన ఆరోగ్యవిద్య పాఠ్యప్రణాళికను రూపొందించాలి. విద్యార్థుల పురోగతిని 6, 8, 10 తరగతుల చివరలో సమీక్షించాలి. ఈమేరకు పాఠ్యప్రణాళిక ప్రకారం చక్కగా బోధించడానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కల్పించాలి. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం వల్ల నూతన ఆవిష్కరణల్లో వనరుల లోపాలు భర్తీ అవుతాయి. ఈ విధమైన ప్రయత్నాలు ప్రధాని మోడీ వికసిత్ భారత్ 2047 లక్షానికి దోహదపడతాయి. విద్యార్థుల యోగక్షేమాలకు ప్రాధాన్యం ఇస్తూ విజ్ఞానంతోపాటు నైపుణ్యాల్లో ఆరితేరేలా తయారు చేస్తే వ్యక్తిగత జీవితాలను అభివృద్ధి చేయడమే కాకుండా, దేశ ఆర్థిక ప్రగతిని సాధించగలుగుతాం.